# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 27, మే 2025 16 పేజీలు




## ముగిసిన సరస్వతి పుష్కరాల ఘట్టం

### పుష్కరాల చివరి రోజున

# కాళేశ్వరంలో పోటెత్తిన భక్తులు..

స్వామివారి దర్శనం కోసం క్యూ లైన్‌లో బారులు తీరిన భక్తజనం

శివయ్య సన్నిధిలో భక్తిపారవశ్యంగా ఉప్పొంగిన భక్తులు



2లో

వానాకాలం ఎటేదరేట్ ఆఫ్ వానాకాలం

# తెగిన చెరువు కట్టలను పూడ్చెదెప్పుడో



- చెరువులకు గండ్లు... బీళ్ళుగా భూములు
- తెగిన చెరువు కట్టలు, గండ్లను పూడ్చని వైనం
- తెగిన చెరువు కట్టలకు నోచుకోని మరమత్తులు
- ఈ వానాకాలం ఐనా పంటలు పండేనా..?

నెల్లికుదురు, మే 26, ప్రభాతవార్త

గత వర్షాకాలం సెప్టెంబర్ మొదటివారంలో మండలంలో కురిసిన అతిబారీ వర్షాలకు మండలంలోని అనేక చెరువు కట్టలు తెగిపోగా, రాజుల కొత్తపల్లి, రావిరాల గ్రామాల చెరువు కట్టలు తెగిపోవడంతో నీటి ఉధృతికి పూర్తిగా నీటితో ఇండ్లుకూడ మునిగిపొయ్యి,ప్రమాధపు అంచులనుండి ప్రణాలతో బయట పడ్డ రావిరాల ప్రజల ప్రమాధకరమైన పరిస్దితిని కేవలం మండలం, జిల్లానే కాదు 2లో



# దైన్యం

2 లో..


## మందకోడి కొనుగోళ్లతో ఇబ్బంది పడుతున్న రైతులు

నర్సంపేట, మే 26, ప్రభాతవార్త : ఆరుగాలం కష్టపడి చేతికచ్చిన వరి ధాన్యాన్ని అమ్ముకోవాలంటే రైతులు పడే కష్టాలు అన్ని ఇన్ని కావు. రోజుల తరబడి వరి కుప్పల వద్ద నిరీక్షణ చేస్తూ రైతులు పడిగాపులు కాస్తున్నారు. దుక్కిదున్ని మొక్కనాటి పంట చేతికి వచ్చిన నాటి నుండి అమ్మబోతే అడివాయే కొనబోతే కొరివాయే అన్న చందంగా రైతు పరిస్థితి ఎంతో దీనంగా ఉంది.







# ధాన్యం దైన్యం

## - మందకోడి కొనుగోళ్లతో ఇబ్బంది పడుతున్న రైతులు

## - పట్టించుకోని అధికారులు

**నర్సంపేట, మే 26, ప్రభాతవార్త**

ఆరుగాలం కష్టపడి చేతికచ్చిన వరి ధాన్యాన్ని అమ్ముకోవాలంటే రైతులు పడే కష్టాలు అన్ని ఇన్ని కావు. రోజుల తరబడి వరి కుప్పల వద్ద నిరీక్షణ చేస్తూ రైతులు పడిగాపులు కాస్తున్నారు. దుక్కిదున్ని మొక్కనాటి పంట చేతికి వచ్చిన నాటి నుండి అమ్మబోతే అడివాయే కొనబోతే కొరివాయే అన్న చందంగా రైతు పరిస్థితి ఎంతో దీనంగా ఉంది. రైతుల పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బార్దాన్ దొరికితే కాంటా వేయడం ఆలస్యం అవుతుంది. కాంటాలు అయితే లోడ్ చేయడం ఆలస్యం అవుతుంది. ఇలా ఒక రైతు తన వరి ధాన్యాన్ని అమ్ముకోవాలంటే కనీసం 20 రోజులు అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితి దాపురించింది. రైతులు పండించిన పంటను సకాలంలో పండించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. కొనుగోలు బాధ్యతను సహకార సంఘాలు, ఐకెపి సంఘాలు, రైతు ఉత్పత్తి సంఘాలకు అప్పచెప్పింది. కాగా నర్సంపేట డివిజన్‌లో ఆరు మండలాల్లో 92 కొనుగోలు కేంద్రాలు ఉండగా వీటిలో నర్సంపేట మండలంలో 17 కేంద్రాలు ఉండగా సహకార సంఘం ఆధ్వర్యంలో 13, రైతు ఉత్పత్తి సంఘం ఆధ్వర్యంలో 4 కొనుగోలు కేంద్రాలు కొనుగోలు చేపట్టాయి. చెన్నారావుపేట మండలంలో 15 కొనుగోలు కేంద్రాలు ఉండగా అన్ని సెంటర్లు సహకార సంఘాలకే కేటాయించారు. ఖానాపురం మండలంలో 18 కేంద్రాలు ఉండగా ఇందులో 7 సహకార సంఘాల ఆధ్వర్యంలో 10 రైతు ఉత్పత్తి కేంద్రాల ఆధ్వర్యంలో 1 ఐకేపి ఆధ్వర్యంలో కొనుగోలు నడుస్తున్నాయి. నల్లబెల్లి మండలంలో 15 కేంద్రాలు ఐకేపికి కేటాయించారు. దుగ్గొండి మండలంలో 14 కేంద్రాలు ఉండగా సహకార సంఘాలకు 8, ఐకేపి సంఘాలకు ఆరు కేంద్రాలు కేటాయించారు. నెక్కొండలో 13 కేంద్రాలు ఉండగా సహకార సంఘం ఆధ్వర్యంలో 6, ఐకేపి ఆధ్వర్యంలో 6, రైతు ఉత్పత్తి ఆధ్వర్యంలో 1 సెంటర్ నిర్వహించబడుతుంది. ఈ కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాల్సిన బాధ్యత సివిల్ సప్లై వ్యవసాయ శాఖ ఐకేపి అధికారులకు అప్పచెప్పారు. రబిలో పండించిన వరి పంట మార్చి నెలలో చేతికందే పరిస్థితి ఉంది. కొంత మంది రైతులు ముందుగా వరి పంట చేతికి రావడంతో అప్పటికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానందున ప్రైవేటు వ్యక్తులకు విక్రయించారు. వరి కోతల సీజన్ ఉధృతంగా కావడంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం సెంటర్లు ఏర్పాటు చేస్తే అధికారుల అలసత్వం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో ఇబ్బందులు పడి కాంటాలు అయిన తర్వాత దిగుమతి అయ్యే సమయంలో రైస్ మిల్లర్లు అనేక కొర్రీలు పెడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలు 2220 రూపాయలతో పాటు 500 బోనస్ వస్తుందనే ఆశతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకోవాలని రైతులు ఉత్సాహం చూపుతుంటే అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు ఈ సంవత్సరం రుతు పవనాలు ఎన్నడు లేన విధంగా ముందుగానే రావడం వల్ల రైతులు ఆరబోసిన ధాన్యం తడువటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈదురుగాలులు అకాల వర్షాల వల్ల ప్రతి రోజు వరి కుప్పల వద్ద కాపల ఉంటూ వాతావరణాన్ని చూసి కుప్పలు నేర్పడం ఆరబోయడంలాంటి పనులకే సరిపోతుంది. ప్రధానంగా రైతులు ఆరబోయటానికి స్థలాలు లేకపోవడంతో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ జాతీయ రహదారికి ఇరుపక్కల ఆరబోసుకొని ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం తడువకుండా తార్పలిన్ షీట్లు ఇవ్వాల్సిన అధికారులు ఈ సంవత్సరం ఒకటి కూడా ఇవ్వడం లేదని పలువురు వాపోతున్నారు. వర్షం వచ్చి ధాన్యం తడువడంతో ప్రభుత్వ అధికారులు కొంటారో కొనరో అనే దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడు తున్నారు. ఎంతో కష్టపడి పంట పండిస్తే అటు వాతావరణం అనుకూలించక ఇబ్బంది పడుతుంటే అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు.

### రైతుల కష్టాలు తెలుసుకున్న ఎమ్మెల్యే దొంతి....

డివిజన్ వ్యాప్తంగా వరి ధాన్యం రైతులు పడుతున్న కష్టాలను అర్థం చేసుకున్న స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక ముందే సివిల్ సప్లే, ఐకేపి, రైస్‌మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు చేపట్టాలని ముందస్తుగా సమిక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోళ్లు ఉధృతం అవుతున్న క్రమంలో మరోసారి ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి ఈదురుగాలులు అకాల వర్షాలు పడుతున్నందున త్వరితగతిన కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. రుతుపవణాలు ముందస్తుగా రావడం ధాన్యం తడువటంతో రైతుల విజ్ఞప్తి మేరకు మాధవరెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమాం రెడ్డిని కలిసి తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. దీంతో స్పందించిన రాష్ట్ర స్థాయి అధికారులు వరంగల్ జిల్లా కలెక్టర్‌కు జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం తడిచినప్పటికి కొనుగోలు చేయాలని ఆదేశాలు జారి చేశారు. దీంతో నియోజకవర్గంలో ఉన్న రైతులు ఎమ్మెల్యే మాధవరెడ్డిని కృషిని అభినందించారు. మాధవరెడ్డి ఆదేశాలతో అధికారులు తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇంకా వరి ధాన్యం రహదారుల వెంట ఆరబోసి ఉన్నందున కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని నియోజకవర్గ రైతులు కోరుతున్నారు.



### పుష్కరాల చివరి రోజున

# కాళేశ్వరంలో పోటెత్తిన భక్తులు..

**స్వామివారి దర్శనం కోసం క్యూ లైన్‌లో బారులు తీరిన భక్తజనం**

**శివయ్య సన్నిధిలో భక్తిపారవశ్యంగా ఉప్పొంగిన భక్తులు**

**ముగిసిన సరస్వతి పుష్కరాల ఘట్టం**

**కాళేశ్వరం, మే 26, ప్రభాతవార్త :** దక్షణ కాశీ అయిన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో సరస్వతీ పుష్కరాలు చివరి రోజు, సోమవారం శివుడికి అత్యంత పవిత్రమైన రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి దర్శనం కోసం వచ్చారు,గత (11) రోజులుగా గోదావరి, ప్రాణహిత, అంతరవాహిని సరస్వతీ త్రివేణి సంగమంలో పుష్కర స్నానం, స్వామి వారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం త్రాగునీరు సరఫరా, త్రివేణి సంగమం వరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. వివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది, వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్, ఏదేని అస్వస్థతకు గురైన భక్తులకు వైద్య సేవలు అందించారు. పంచాయతీ రాజ్ విభాగం మూడు షిఫ్టుల వారీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్ డబ్ల్యూఎస్ శాఖ ద్వారా మంచినీరు, మరుగుదొడ్ల నిర్వహణ చేశారు. విద్యుత్తు శాఖ ద్వారా నిరంతరం విద్యుత్తు సరఫరా చేశారు. సోమవారం చివరి రోజు కావడంతో ముం త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేసి భక్తులు దర్శనం చేసుకుని జిల్లా యంత్రాంగం, దేవాయ శాఖ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్ల క్రింద సేద తీరారు, భక్తులు సెల్ఫీలు, దిగుతూ శివయ్య సన్నిధిలో భక్తి పారవశ్యంతో ఉప్పొంగి పోయారు. చిన్నారులు అట బొమ్మలు కొనుగోళ్లు, శీతల పానీయాలు, నిమ్మ రసం, లస్సీ, విజయ డైరీ ఉత్పత్తులు, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ ఏర్పాటు చేసిన త్రాగునీరు సేవించి ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందారు.





# తెగిన చెరువు కట్టలను పూడ్చెదెప్పుడో

**నెల్లికుదురు, మే 26, ప్రభాతవార్త**

గత వర్షాకాలం సెప్టెంబర్ మొదటివారంలో మండలంలో కురిసిన అతిబారీ వర్షాలకు మండలంలోని అనేక చెరువు కట్టలు తెగిపోగా, రాజుల కొత్తపల్లి, రావిరాల గ్రామాల చెరువు కట్టలు తెగిపోవడంతో నీటి ఉధృతికి పూర్తిగా నీటితో ఇండ్లుకూడ మునిగిపొయ్యి,ప్రమాధపు అంచులనుండి ప్రణాలతో బయట పడ్డ రావిరాల ప్రజల ప్రమాధకరమైన పరిస్దితిని కేవలం మండలం, జిల్లానే కాదు తెలంగాణ రాష్ట్ర ప్రజలు మొత్తం చూశారు.ఈ క్రమంలో రావిరాల గ్రామాన్ని నేటి పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క,ఎంపి బలరాం నాయక్,ఎమ్మెల్యే డా.మురళినాయక్‌లు సందర్శించి ప్రజలు అధైర్య పడోద్దు నీటి ఉధృతితో గ్రామానికి జరిగిన నష్టాన్ని సత్వరమే పూడ్చివేయడానికి ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు.మండలంలో మరో చెరువు ఆలేరు చెరువు కట్టతోపాటు మండలంలోని మరో 12 చెరువు కట్టలు తెగిపోవడంతో దాదాపు మొత్తం 15 చెరువుల కింద ఉన్న రైతులకు పంటలు పండించుకునే పరిస్తితి లేకుండా పోయిందని,గత వానాకాలంలో తెగిన చెరువు కట్టలు,తిగిరి ఈ సంవత్సరం వానాకాలం వచ్చినా కూడ ఇంత వరకు మరమత్తులకు నోచుకొలేదని, ఇప్పటికే గత సంవత్సరం వానాకాలం, యాసంగి పంటలను నష్టపోయాం,ప్రస్తుతం ఈ సంవత్సరం వానాకాలం కూడ నష్టపోతే ఆర్దికంగా కోలుకొలేని స్దితిలో కొట్టుమిట్టాడాల్సిన పరిస్దితులు దాపురిస్తాయని ప్రభుత్వం ఇప్పటికే పనులు పూర్తి చేయాల్సి ఉండగా,నేటి వరకు పనులకు సంబందించిన ప్రారంభాలు కూడ లేవని(ఆలేరు చెరువు తప్ప) ఇంకా ఎప్పుడు పనులు చేస్తారోనని ఆయా చెరువుల కింద ఆయకట్టు ఉన్న రైతులు ఆందోళన చెందుతూ మరమత్తుల కోసం వేచిచూస్తున్నారు. మండలంలో ప్రధానంగా ఎక్కువ మొత్తంలో తెగిన చెరువులు మూడు అందులో రాజుల కొత్తపల్లి, రావిరాల, ఆలేరు చెరువు కట్టలు కాగ ఇందులో రూ.40 లక్షలతో ఆలేరు చెరువు కట్టపనుల మరమత్తును ఇటీవలే ప్రారంభించారు, పనులు నడుస్తున్నాయి.కాని 630 ఎకరాలు పంటలు పండించే రావిరాల చెరువు,1200 ఎకరాలు పంటలు పండించే రాజుల కొత్తపల్లి చెరువుల తెగిన చెరువు కట్టలు ఎందుకు పనులు చేపట్టలేదని రైతులు ప్రశ్నిస్తున్నారు.రావిరాల,రాజులకొత్తపల్లి గ్రామాల తెగిన చెరువు కట్టలకు ఆలేరు చెరువు కట్టవలే రూ.40లక్షలకు అధికారులు ఎస్టిమేట్ వేశారు,కానీ అయా గ్రామాల చెరువు కట్టల పనులు చేపట్టాలంటే కనీసం రూ.2కోట్లకు పైగా అవుతుందని, అధికారులు వేసిన రూ.40లక్షలకు ఎవ్వరు పనులు చేపట్టడానికి ముందుకురావడం లేదని అధికారులు తెలుపుతున్నారు.అయితే రి ఎస్టిమేట్ వేసి మంజూరి వచ్చి ఎప్పుడు పనులు చేపడుతారని,ఇవ్వన్నీ



ఈవానాకాలం సీజన్‌కు అందించే పనులేనా అని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఎస్టీమేట్లు,రివస్టీమెట్లు కాదు మా గ్రామాల చెరువులను త్వరగా పూడ్చి పంటలకు అందించాలని రైతులు వాపోతున్నారు.

### 13 చెరువు పనులకు టెండర్లు అయ్యాయి,

### 2 చెరువులకు మంజూరి రావల్సి ఉంది : ఐబి డిఈ రాందాసు

గత వర్షాకాలంలో మండలంలో కురిసిన బారీ వర్షాలకు మండలంలోని వివిద గ్రామాలకు చెందిన 15 చెరువు కట్టలు దెబ్బతిన్నాయి.అందులో 13చెరువు కట్టల్లో ప్రస్తుతం ఆలేరు చెరువు కట్ట పని నడుస్తున్నది,మిగితా 12 చెరువుల మరమత్తులు కూడ రూ.50లక్షలలోపు మంజూరి ఉన్న చెరువులకు టెండర్లు అయ్యాయి,త్వరలో పనులు ప్రారంభం అవుతాయి.పూర్తి చేస్తాము.కానీ మండలంలోని రావిరాల,రాజులకొత్తపల్లి గ్రామాల చెరువులు అతిగా దెబ్బతినడంతో వాటి మరమత్తు పనులకోసం చెరువుకొక్కంటికి రూ.2 కోట్ల మంజూరికోసం ఎస్టీమేట్లు అధికారులు వేసి నివేదిక పంపించారు.

ఏది ఏమైనా స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్,ఎంపి బలరాంనాయక్‌లు ప్రత్యేక చొరవచూపి రావిరాల,రాజులకొత్త గ్రామాల చెర్వు కట్టల మరమత్తులు త్వరగా అయ్యే విదంగా చర్యలు తీసుకుని ఈ వానాకాలం చెరువులు తెగి బీళ్ళుగా మారిన భూములను పంటలు పండించుకునే విదంగా రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# ప్రైవేట్ బస్సు దగ్ధం...

**మహాదేవపూర్ , మే 26, ప్రభాతవార్త :** ప్రైవేట్ బస్సు దగ్ధమైన ఘటన మహాదేవపూర్ మండలంలో చోటు చేసుకుంది. స్థానికకుల తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలకు వెళ్లివస్తున్న ప్రైవేట్ బస్సు బస్సులో విద్యుష్షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. సిరిసిల్ల నుండి కాళేశ్వరం కు వచ్చిన భక్తులు పుష్కర స్నానం ఆచరించి తిరిగి వెళ్తుండగా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ శివారులోకి వచ్చే సరికి ప్రమాదవశాత్తు బస్సులో మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా బస్సులో మంటలు పెరగడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి రెండు అగ్ని మాపక యంత్రాలు చేరుకొని సిబ్బంది మంటలు ఆర్పారు. బస్సులో ఉన్న ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారు.

## టి. మున్నూరు కాపు సంఘం హనుమకొండ జిల్లా మీడియా కన్వీనర్ గా మొగిలి శ్రీనివాసరావు

**మే 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**
హనుమకొండలో సోమవారం జరిగిన టి. మున్నూరు కాపు సంఘం సమావేశంలో హనుమకొండ జిల్లా టి. మున్నూరు కాపు సంఘం మీడియా



కన్వీనర్ గా మొగిలి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు టి. మున్నూరుకాపు సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్త దశరథం, కొండ నాగరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని రవీందర్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఫౌండర్, తెలంగాణ రాష్ట్ర డిజిటల్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల రజనీకాంత్, ఉపాధ్యక్షులు రాగం శెట్టి సత్యనారాయణ, గుండ్ల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కూరపాటి సత్య ప్రకాష్ రావు, సహాయ కార్యదర్శి ఆకుల భూమయ్య, పత్రి శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జాన్వి

**హసన్ పర్తి, మే 26, ప్రభాతవార్త.**
మే 23 నుంచి 25 వరకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన



అండర్ 9 రాష్ట్రస్థాయి చెస్ ఛాంపియన్ షిప్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన జాన్వి జూన్ 15 నుంచి 22వ తేదీలలో హర్యానా రాష్ట్రంలోని గుర్గావ్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. జాతీయ పోటీలకు ఎంపికైన తోట జాన్వి తల్లిదండ్రులు తోట ప్రవీణ్ సుష్మ లత లు మొదటి నుంచి జాన్వేని చెస్ లో ప్రోత్సహించేవారని , చిన్నతనం నుంచే ఎంతో ప్రతిభను ప్రదర్శిస్తున్న జాన్వి నగరంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నట్లు వారు తెలిపారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణ శంఖు స్థాపనకు హాజరైన కొమ్మిడి

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి శంకుస్థాపనకు వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మండల సీనియర్ కాంగ్రెస్ నేత కొమ్మిడి రాకేష్ రెడ్డి హాజరై శంఖుస్థాపన చేశారు.

## జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో వినతి పత్రం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలో గల పాత అంబేద్కర్ వద్ద కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ చిత్రపటానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా సెక్రెటరీ సజ్జు, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ లు మాట్లాడుతూ జమ్మికుంట ఆదర్శ రైల్వే స్టేషన్ లో కొత్తపల్లి నుండి జమ్మికుంటకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన నిర్మాణం ప్రారంభించాలని, కరీంనగర్ నుండి తిరుపతికి వారానికి ఒకసారి నడిచే ఎక్స్ ప్రెస్ రైలును రోజు నడిపించాలని, అదే



విధంగా పలు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ లను దక్షిణ్ అప్ అండ్ డౌన్, దానాపూర్, నవజీవన్, గ్రాండ్ ట్రంక్ లాంటి ఇతర రైళ్లను జమ్మికుంట ఆదర్శ రైల్వే స్టేషన్ లో ఆపవలసిన అవసరం ఎంతగానో ఉందని తెలియజేశారు. జమ్మికుంట, హుజూరాబాద్ నియోజకవర్గం ప్రజల అభివృద్ధి గానీ, ఈ ప్రాంతం అభివృద్ధి గానీ ఎంపిగా గెలిచినప్పటి నుండి నేడు కేంద్ర సహాయక మంత్రిగా ఉన్నప్పటికి హుజూరాబాద్ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి, బ్రెకు సున్నమేసి ఇది ఆవు అనిపించేలా ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్న కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు ఇకనైనా హుజూరాబాద్ నియోజకవర్గాన్ని పట్టించుకొని కేంద్రం నుండి రావలసిన నిధులు అన్నింటిని తీసుకొచ్చి జమ్మికుంట, హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డె సంధ్య నవీన్, హుజూరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు రోమాల రాజ్ కుమార్, పాతకాల రమేష్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, యూత్ నాయకులు పాతకాల ప్రవీణ్, పచ్చిమట్ల భాను, ఏరెడ్డి సతీష్, రాగల్ల శివ, బండి పవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం

**బచ్చన్నపేట, మే 26 ప్రభాతవార్త :**
విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో 40ఇండ్లలో గృహోపకరణాలు దగ్ధమైన ఘటన బచ్చన్నపేట మండలంలోని గంగాపురం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకొంది. గంగాపురం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... రాత్రి 2.30గంటల సమయంలో ఇంటిలో కాలినవాసన వచ్చిందని, పరిశీలించగా ఇంట్లోని గృహోపకరణాలు దగ్ధమవుతున్నట్లు



తెలిపారు. సూమారు 40ఇండ్లలో ఫ్రిజ్, ఫ్యాన్లు వగైరా సామాన్లు కాలిపోతున్నట్లు తెలిపారు. అనంతరం గంగాపురం గ్రామస్తులు మాట్లాడుతూ సింగిల్ ఫెస్ ట్రాన్స్పార్మర్ గత 15రోజుల నుండి షార్ట్ సర్క్యూట్ కావడంవల్ల సుమారు 40ఇండ్లలో గృహోకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయని ఆరోపించారు. గ్రామస్తులు అందరూ కలిసి విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కానీ పట్టించుకోవడంలేదని ఆదివారం రాత్రి కురిసిన గాలివాన వలన 40ఇండ్లలలో విద్యుత్ ప్రవహించి పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. సుమారుగా చాలా నష్టం సంభవించినట్లు గ్రామస్తులు తెలిపారు. స్థానికులు సకాలంలో స్పందించడంతో ప్రాణాపాయం తప్పిందని బాధితులు తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నత అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనియెడల ఆలింపూర్ సబ్‌స్టేషన్ ఎదురుగా నేషనల్ హైవేపై ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లెల్ల ప్రభాకరరెడ్డి, ఎడ్ల మధుసూదన్ రెడ్డి, పిట్టల నర్సింహులు, పిట్టల సురేష్, దొడ్డి పోచయ్య, గోపగోని నర్సింహులు, పిట్టల బిక్షపతి, ఎడ్ల గాలిరెడ్డి, పిట్టల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో గేదె మృతి

**కేసముద్రం, మే 26, ప్రభాతవార్త**
మండలంలోని నారాయణపురం గ్రామంలో కేతిరి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన గేదె విద్యుద్ఘాతానికి గురై మృతి చెందింది. రోజులాగే మేతకని వెళ్లిన గేదె



తిరిగి ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల దాని ఆచూకీ కోసం వెతికినట్లు భాధితుడు తెలిపాడు. కొంతసేపటికి గ్రామంలోని ఓ రైతు వ్యవసాయభూమిలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్ద గేదె మృతి చెంది ఉందని తెలిపాడు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కిందికి ఉండడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని, గేదె మృతితో రూ.30వేల నష్టం జరిగిందని తెలిపాడు. తనకు నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేసాడు.

## కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే)ను జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం సందర్శించారు. అనంతరం రైతులకు, పశువులకు, వ్యవసాయానికి ఉపయోగపడే విత్తనాలు, ఎరువులను, కోళ్ల ఫారములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు భీమా పథకాలు, అన్ని రకాల సౌకర్యాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రధాన శాస్త్రవేత్త కే. వెంకటేశ్వర రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు...

### -- వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండల రైతులకు జీలుగ విత్తనాలను అందుబాటులో ఉంచడం జరిగిందని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ తెలిపారు. మండలానికి 95 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు (పచ్చి రొట్టె ఎరువు) 3 కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని 1. తనుగుల ప్రాథమిక సహకార సంఘం, 2. కొత్తపల్లి అగ్రోస్ రైతు సేవా కేంద్రం 3. డీసీఎంఎస్ ఆబాది జమ్మికుంట ద్వారా పంపిణీకి సిద్ధంగా ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు. జీలుగ విత్తనం అవసరం ఉన్న రైతులు వారి ఒక్క భూమి పట్టాపాస్‌బుక్, ఆధార్ జిరాక్స్ కాపీ లతో సంబందిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి అనుమతి తీసుకోవాలని సూచించారు. ఒక్క జీలుగా బస్తా 30 కిలోల విత్తనం ఉంటుందని,



3 ఎకరాలకు సరిపోతుందని తెలిపారు. ఒక బస్తా 50 రాయతీ పై రూ. 2138 కి అందుబాటులో ఉందనీ తెలిపారు. రానున్న 3 రోజులలో అదనంగా 100 క్వింటాళ్ల జీలుగ విత్తనాలను అందించడం జరుగుతుందని రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సోమవారం ఆబాది జమ్మికుంట డీసీఎంఎస్ కేంద్రం నుంచి రైతులకు జీలుగ బస్తాలను జమ్మికుంట మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న చేతుల మీదుగా పంపిణీ చేశారు.




# పుష్కరాలలో విస్తృతస్థాయిలో వైద్య ఆరోగ్య సేవలు

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి**
**డాక్టర్ మధుసూదన్**
**విధులు నిర్వర్తించిన 650**
**మంది సిబ్బంది**
**పుష్కరాలలో 1,34,048మందికి**
**వైద్య ఆరోగ్య పరీక్షలు**

*కాళేశ్వరం, మే 26, ప్రభాతవార్త*

కాళేశ్వరం లో మే 15నుండి 26 వరకు12 రోజుల పాటు నిర్వహించిన సరస్వతి పుష్కరాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోవిస్తృత స్థాయిలో వైద్య ఆరోగ్య కార్యక్ర క్రమాలు నిర్వాహించి నట్లు వైద ఆరోగ్య శాఖది కారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు ఆయన మాట్లాడుతూ పి హెచ్ సి లో మెయిన్ మెడికల్ క్యాంపు డాక్టర్స్, సిబ్బంది మొత్తం 650 విధులు నిర్వర్తించినట్లు తెలిపారు.ఇరవై మంది వుండే విదంగా ఇరవై బెడ్స్ ఏర్పాటు చేయటం ,యాత్రికుల రద్దీ ని దృష్టిలో పెట్టు



కొని వివిధ ప్రదేశం లలో పది పెరఫరల్ మెడికల్ క్యాంప్స్ ప్రతి క్యాంపు లో డాక్టర్స్ తో కలిపి ఆరుగురు సిబ్బంది వుండే విదంగా ఏర్పాటు చేసి ప్రతిక్యాంపుకు మూ డు షిఫ్ట్ లలో సిబ్బంది విధులు నిర్వహించే విధంగా ఏర్పాటు చేసి ,మొత్తం సిబ్బంది ని రెండు బ్యాచ్ లుచేసి ఆరు రోజులకు ఒక బ్యాచ్ విధులు నిర్వహించే విధంగా ఏర్పాటు చేసినట్లు అదేవిదంగా ఎమర్జెన్సీ మెడిసిన్, మరియు అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి నాలుగు పీహెచ్ సి ల సిబ్బంది కాకుండా అవసరమైన సిబ్బంది ని , డాక్టర్స్, ను భూపాల్ పల్లి, ములుగు, వరంగల్ జిల్లా నుండి డిప్యూట్ చేసుకొని అత్యవసర సేవలకొరకు ప్రతిమ హాస్పిటల్ కరీంనగర్, యం జి యం వరంగల్ డాక్టర్స్ సేవలను వినియోగించు కొని యాత్రికుల అత్యవసర సంఘటన లో వెంటనే తీసుకొని రావడానికి ఎనిమిది 108 వెహికిల్స్ అందుబాటులో ఉంచి ప్రమాదం గురిఅయిన వ్యక్తుల నుఎప్పటికీ కప్పుడు మెయిన్ క్యాంపు చేరావేయడం, క్రిటికల్ కేసెస్ ను మెయిన్ క్యాంపు నుండి సి హెచ్ సి కి తీసుకొని పోవడం, ఆపైన జిల్లా, యం జి యం చేరవేయుటకు ఏర్పాట్లు చేసి ఇప్పటికప్పుడు క్యాంప్స్ పరివేక్షి ంచి, మందులు సమాకుర్చుతూడాక్టర్స్ సిబ్బంది కి చేయూత నిచ్చి పన్నెడు రోజుల మెడికల్ క్యాంపు లలో 134048 మందిని పరీక్షి ంచి అందరికి ట్రీట్ మెంట్ ఇవ్వటం జరిగింది.ఇందులో ఇన్ పెషెంట్స్ 507,రిఫరెల్ కేసెస్ 24, అందులో ఫీవర్ కేసెస్ 839,అనిమల్ బైట్స్ 12 మంది, డెత్స్ ఏమీలేవు అదేవిదంగా దోమల నిర్మలన లో భాగంగా మాలతియాన్ ఫాగింగ్ చేయించటం మరియు ఎల్ ఇ డి ద్వారా మాస్ మీడియా ప్రోగ్రాం నిర్వహించి తద్వారా అంటువ్యాధుల పై అవగాహన కల్పించటం జరిగింది.

## క్రీడాకారులు క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరచాలి

**కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్**

**క్రీడాకారులకు పులిహోర ప్యాకెట్లు, వాటర్ బాటిల్ల అందజేత**

*కాటారం, మే 26, ప్రభాతవార్త*



క్రీడాకారులు క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరచాలని కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ అన్నారు. కాటారం ట్రైబల్ వెల్ఫేర్ లో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న అథ్లెటిక్ శిభిరం సోమవారం జిల్లా స్థాయి జూనియర్, సబ్ జూనియర్, అథ్లెటిక్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు పులిహోర, వాటర్ బాటిల్స్, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి క్రీడాకారుడు మంచి ప్రతిభ కనబరిచి, మీ తల్లిదండ్రులకు మరియు జిల్లాతో పాటు మంత్రికి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మిషన్ రాజయ్య, గంట దేవదాస్, మద్ది సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో రైతుల ఆందోళన

*మల్హార్ రావు, మే 26, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు గ్రామంలో సోమవారం రైతులు మంథని కాటారం ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్న కొనుగోలు చేయడం లేదంటూ మొలకెత్తిన ధాన్యాన్ని రోడ్డుపై పోసి బైఠాయించారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి ధాన్యం మొలకలు వచ్చి తీవ్ర నష్టం వాటిల్లిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు ముందుగా వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్న అధికారులు మాత్రం కొనుగోలు వేగవంతం చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఆందోళనలతో ప్రధాన రహదారిపై ఇరువైపులా వాహనాల రాకపోకలు స్తంభించాయి. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న కొయ్యూరు పోలీసులు రైతులకు నచ్చజెప్పి ఆందోళన విరమింప చేసి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

## పుట్ట మధు పై పిర్యాదు

*కాళేశ్వరం,మే 26,ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో పెద్దపల్లి మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు పై కాంగ్రెస్ నాయకులు పిర్యాదు చేశారుసీనియర్ ఐఏఎస్ మహిళా అధికారి దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తో అయన పై చర్యలు తీసుకోవాలని వారు పిర్యాదులో కోరారు ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు బందేల సత్తెమ్మ.మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు.యూత్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల అరుణ్ పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన రైతన్నలు

**ధాన్యం కొనుగోళ్ల కోసం**

**రోడ్డుపై ధర్నా, వంటావార్పు కార్యక్రమం**

*మల్హార్ రావు,మే 26, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తాడిచర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో సోమవారం ఉదయం కాంటాలు ప్రారంభించకుండా తీవ్ర నిరక్ష ్యం వహిస్తున్న సొసైటీ సిబ్బంది మరియు సెంటర్ ఇన్చార్జిల తీరును నిరసిస్తూ ఆగ్రహానికి గురైన రైతన్నలు ఒక్కసారిగా రోడ్డు మీదికి వచ్చి నిరసన తెలిపారు.ఇటీవల కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పిన జిల్లా ఉన్నత అధికారులైన డి సి ఓ, డి ఎం మాటలను లెక్కచేయకుండా సోమవారం కొనుగోలు నిలిపి వేశారని తీవ్రంగా ఆగ్రహించారు.తాడిచర్ల మల్లారం ప్రధాన రహదారిపై టెంట్ వేసి వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.దీంతో స్థానిక ఉపరితల బొగ్గు గనుల నుండి బొగ్గు రవాణా చేసే లారీలు, టిప్పర్లు దాదాపు 8 గంటల పాటు స్తంభించడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రజా రవాణా వాహనాలైన బస్సులు మరియు ప్రైవేటు వాహనాలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఉన్నత అధికారులు వచ్చి తమకు స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ధర్నా విరమించేది లేదని రైతులు భీష్మించుకు కూర్చున్నారు. ఎట్టకేలకు సంఘటన స్థలానికి చేరుకున్న తాడిచర్ల సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య, తహసిల్దార్ రవికుమార్ ఎలాంటి తరుగు లేకుండా పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేపడుతామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**రైతులు ఆందోళన చెందవద్దు**

**తాడిచర్ల సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య**

*మల్హార్ రావు, మే 26, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో ప్రస్తుతం రబి 2025 సీజన్ నందు 13 వరి ధాన్య కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని సేకరించడం జరుగుతున్నదని ఇప్పటివరకు 62,300 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని సేకరించడం జరిగింది ఇంకను సుమారుగా 25 వేల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని సెకరించాల్సి ఉన్నప్పటికీ గత కొన్ని రోజుల నుండి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యాన్ని సేకరించడం కష్టంగా మారిందని, వరి ధాన్యం యొక్క మాయిశ్చర్ లెవెల్స్ ప్రభుత్వ నిబంధనలకు మించి ఉన్నందువలన, ధాన్యాన్ని సేకరించడంలో జాప్యం జరుగుతున్నప్పటికీ చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు తేమశాతం ఎక్కువగా ఉన్న వరిధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఉండే విధంగా ధాన్యాన్ని ఉంచాలని రైతులను చైర్మన్ కోరారు. మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని వారం, పది రోజులలో కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి తరలిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. రైతులు అధైర్య పడకుండా సిబ్బందికి మరియు సెంటర్ ఇన్చార్జి లకు సహకరించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో సొసైటీ సీఈవో సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## పుష్కర భక్తులకు లకావత్ సవేందర్ సేవ

**ఆహార ప్యాకెట్లు , మాస్కులు పంపిణీ**

*మల్హార్ రావు, మే 26, ప్రభాతవార్త*

మండలంలోని కొయ్యూరు ప్రధాన రహదారి నుండి సరస్వతీ పుష్కరాలకు కాలేశ్వరం వెళ్లే పుష్కర భక్తుల ఆకలి తీరుస్తూ ఆహార పొట్లాలు ( పులిహోర ప్యాకెట్లు), వాటర్ బాటిల్స్ మరియు మాస్కులు పంపిణీ చేస్తూ జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి లకావత్ సవేందర్ తన సేవా గుణాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా లకావత్ సవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు స్ఫూర్తితో శ్రీ కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి సన్నిధికి పుష్కరాలకు విచ్చేస్తున్న భక్తులకు తన వంతు సహాయం చేయడం ఎంతో తృప్తి కలిగించిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్ప మొండయ్య, తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహర్రావు,మాజీ కోవాప్షన్ కలిమోద్దీన్, బోయిని రాజయ్య ,మాజీ సర్పంచ్ రాజు నాయక్,గ్రామశాఖ అధ్యక్షులు వెంకటస్వామి,అజ్మీరా రాజు నాయక్ ,నిరటి కిక్,పంతకాని శేషి,కుసుమ ఇషక్,సర్జన, శ్యామల, జయంత్,యల్.రాహుల్ తిరుమల్, అజయ్, రాజు యల్. రాజు,కొయ్యూరు యూత్ తదితరులు పాల్గొన్నారు

# రానున్న వర్షాకాలం నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య..

ప్రభాతవార్త సుబేదారి:

రానున్న వర్షాకాలం నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో వరద ముప్పు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, అగ్నిమాపక, వ్యవసాయ, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులు రానున్న వర్షాకాలంలో ఆయా శాఖల తరఫున తీసుకుంటున్న చర్యల గురించి జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రానున్న వర్షాకాలం నేపథ్యంలో ముంపు ప్రాంతాలను అధికారులు ముందస్తుగా గుర్తించాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో తీసుకోవలసిన చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. రోడ్లు తెగిపోయే ప్రాంతాలను ఆ శాఖ అధికారులు ముందస్తుగానే గుర్తించాలన్నారు. గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలో వర్షపు నీరు కారణంగా రాకపోకలకు ఇబ్బందికరంగా మారే ప్రాంతాలను గుర్తించాలన్నారు. చెరువులు, వాగుల స్థితిని ఎప్పటికప్పుడు శాఖ అధికారులు గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. వాగులు పారే ప్రాంతాలను అధికారులు గుర్తించాలని, వాటిని సంబంధిత మండలాల తహసీల్దారులు పర్య వేక్షి ంచాలన్నారు. చెరువుల కట్టలు బలోపే త ంగా ఉండేటట్లు ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టా లన్నారు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో విద్యుత్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని గుర్తించి పునరుద్ధరణ చర్యలు తీసుకునే విధంగా పరికరాలను అందుబాటులో ఉంచాలన్నారు. అగ్నిమాపక శాఖ అధికారులు విపత్తు నిర్వహణ సంబంధించిన ఉపకరణాలను సిద్ధంగా ఉంచాలని, బోట్స్, లైఫ్ జాకెట్స్, ది వాటరింగ్ పంపు సిద్ధంగా ఉంచాలన్నారు. శిథిలావస్థకు చేరిన పాత భవనాలను అధికారులు ముం దస్తుగా గుర్తించాలన్నారు. తగిన సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సరిపోను మందులు నిల్వలు ఉంచాలని పేర్కొన్నారు. వ్యాధులు ప్రబలే అవకాశాలున్నచోట్ల వైద్య శిబిరాలు నిర్వహించేలా సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ పరిధిలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిసిపి సలీమా, ఇన్చార్జి కలెక్టర్ వై వి గణేష్, మేన శ్రీను, సిపిఒ సత్యనారాయణరెడ్డి, డీఏవో రవీందర్ సింగ్, డిపిఓ లక్ష్మి ్మ రమా కాంత్, డిఎంహెచ్ఓ అప్పయ్య, ఆర్డిఓ కే నారాయణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు



# మావోయిస్టు రాకేష్ మృతదేహాన్ని అప్పగించాలి

## పౌరహక్కుల సంఘం నేతల డిమాండ్.

హసన్ పర్తి, మే 26, ప్రభాతవార్త:

చత్తీస్ గఢ్ రాష్ట్రంలోని అబూజ్ మడ్ ప్రాంతంలో మే 21న జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన హసన్ పర్తి మండలంలోని చింతగట్టు గ్రామానికి చెందిన బుర్ర రాకేష్ అలియాస్ వివేక్ మృతదేహంతోపాటు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణకు చెందిన అమరుల మృతదేహాలను వెంటనే వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పాలని సోమవారం కామ్రేడ్ రాకేష్ సొంత గ్రామమైన చింతగట్టు లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు పౌరహక్కుల సంఘం, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తూ దేశ పౌరులను హతమార్చడమే ధ్యేయంగా పనిచేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో రకాల ఇంటలిజెన్స్ రిపోర్ట్స్ మావోయిస్టుల కదలికలు గతంలో కంటే తగ్గినాయని చెప్పినప్పటికీ కావాలనే మావోయిస్టుల పేరుతో ఆదివాసులను అంతం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోస్టుమార్టం తర్వాత మృతదేహాలను అప్పగిస్తామని చతిస్ గాఢ్ అడ్వకేట్ జనరల్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ముందు హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు మృతదేహాలను ఇవ్వకపోవడం ఏమి న్యాయమని ప్రశ్నించారు. ఆరు రోజులపాటు కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యుల ఆవేదన ప్రభుత్వానికి పట్టడం లేదని, కేవలం పైశాచిక ఆనందం పొందడానికి మృతదేహాలను ఇవ్వడం లేదని వారు ఎద్దేవా చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ ఉద్యమాన్ని పూర్తిగా అణిచివేయాలని ధోరణితో పని చేస్తుందని, కానీ పీడిత ప్రజల, అణగారిన వర్గాల హక్కులు కాలరాచినంత సేపు ఉద్యమాలు ఆగవని అమిత్ షా గ్రహించాలని కోరారు. పరాయి దేశంతో సంధి మార్గాన్ని కుదుర్చుకున్న కేంద్ర ప్రభుత్వం దేశ పౌరులతో సంధి మార్గాన్ని ఎంచుకోకపోవడం, బాధాకరమన్నారు. మావోయిస్టులు చర్చలకు సుముఖంగా ఉన్నప్పటికీ వారికి అవకాశం కల్పించకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతుల తల్లులు పడుతున్న కడుపుకోతనైన ఆలోచించి మానవత్వంతో ఇప్పటికైనా మృతదేహాలను వారి కుటుంబ అందజేయాలని వారు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. రానున్న కాలంలో బిజెపి ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని, ప్రజాక్షేత్రంలో ఎవరు శాశ్వతంగా ఉండలేరని అది గ్రహించి, తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి చర్చలకు సుముఖతను వ్యక్తం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాకేష్ కుటుంబ సభ్యులను వారు ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం నేత పి రమేష్. తెలంగాణ ప్రజా ఫ్రంట్ నేతలు బి రమాదేవి, జే కుమారస్వామి. భారత్ బచావో నేత డాక్టర్ వెంగల్ రెడ్డి, చైతన్య మహిళా సంఘం నేత కళ, అమర బంధుమిత్రుల సంఘం నేత శాంత, పిడిఎఫ్ క్రాంతి, కే ఎన్ పి ఎస్ సంజీవ, సీఎం ఎస్ ఉదయ్, రామ్ బ్రహ్మం, భారతి, ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

ప్రభాతవార్త సుబేదారి:

49వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో ఎంపీ లాడ్స్ నిధుల నుండి 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య గారు మాట్లాడుతూ... కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఊరికి రోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# బీరన్న బోనమెత్తిన ఎమ్మెల్యే నాగరాజు

## ఘన స్వాగతం పలికిన గొల్ల కురుమలు.

హసన్ పర్తి, మే 26, ప్రభాత వార్త.

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహించుకుంటున్న గొల్ల కురుమల ఇలవేల్పు బీరన్న ఉత్సవాల్లో భాగంగా సోమవారం బీరన్న కామరాతి స్వామి బోనాల పండుగ ను అత్యంత వైభోగంగా నిర్వహించుకున్నారు. బీరన్న ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరన్న కామరాతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కామరాతి స్వామి బోనాన్ని ఎత్తుకొని గొల్ల కురుమల మహిళలను



ఉత్సాహపరిచాడు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమ కులస్తులు ఎంతో ఐక్యతతో వ్యయ, ప్రయాసలకు ఓర్చుకొని వారం రోజులపాటు బీరన్న ఉత్సవాలను నిర్వహించుకోవడం ఎంతో గొప్ప విషయమని వారిని కొనియాడాడు. ఇందుకు యాదవ, కురుమ యువకులు, పెద్దమనుషులు చేసిన కృషి అభినందనీయమని తెలిపాడు. ఎన్నో ఏళ్లుగా పూజలకు నోచుకోని బీరన్నను వెలికి తీసి మళ్ళీ ఉత్సవాలను నిర్వహించడం గొల్ల కురుమల భక్తి భావాన్ని చాటుతోందని అన్నాడు. బీరన్న ఆలయానికి ప్రతి సంవత్సరం ఇలాగే బోనాలు చేసుకొని ఐక్యతతో ఉండాలని అందుకు బీరన్న ఆలయానికి 5 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డును నిర్మిస్తానని వారికి హామీ ఇచ్చాడు. బీరన్న ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందడంలో నన్ను భాగస్వామిని చేసినందుకు చాలా సంత ోషంగా ఉందని తెలుపుతూ ఈ సందర్భంగా గొల్ల కురుమ ఉత్సవ కమిటీ సభ్యులను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ శివకుమార్ ,వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి సభ్యుడు నమిండ్ల శ్రీనివాస్, ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, టిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్, మాజీ జెడ్పిటిసి లు వింజమూరు వెంకటేశ్వర్లు, పోతరాజు ప్రభాకర్, దాడి సాంబయ్య, దాడి సదానందం, ఏ వెంకటస్వామి, కె మురళి, కే చంద్రమోహన్, పి కుమారస్వామి, జన్ను రవీందర్, పి నరసింహ రాములు, ఎం ఆనంద్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,గొల్ల కురుమ సోదరులు ,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ముదిరాజులు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాల్లో ఎదగాలి

**బీసీడీ నుండి బీసీఏలోకి మార్చాలి**

**పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోగలుగుతాం**

**ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్ మెప వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాస్**

**తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్**

ములుగు, మే 25, ప్రభాతవార్త :

ముదిరాజులు సామాజికంగా, రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్, మెప వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాసులు అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో ముదిరాజ్ సింహ గర్జన పేరున, ములుగు జిల్లా అధ్యక్షులు రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి ముదిరాజు కుల పెద్దలు, నాయకులు, ముదిరాజ్ కులస్తులు పెద్ద ఎత్తున



హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అన్ని రకాలుగా వెనుకబాటుతనం ఉన్న ముదిరాజులను ఏ ప్రభుత్వాలు వచ్చిన పట్టించుకో వడంలేదని అన్నారు. సామాజిక రాజకీయ ఆర్థిక రంగాల్లో వెనుకబడిన ముదిరాజులను బిసిడి నుండి బీసీ ఏలోకి మార్చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. జనాభా దామాష ప్రకారంగా ముదిరాజులు తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నారని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు మహాసభ పెద్దలు, మెప రాష్ట్ర జిల్లా నాయకులు, ముదిరాజ్ కుల పెద్దలు, ముదిరాజ్ కులస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ములుగు వార్త

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**

ములుగు, మే 26, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జూన్ 2న కలెక్టరేట్ ఆవరణంలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బంజేరుపల్లిలో బడిబాట షురూ

**ప్రభుత్వ పాఠశాలల్లో నే నాణ్యమైన విద్య**

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి**

**ప్రధానోపాధ్యాయులు మర్రిపల్లి శ్రీలత**

ములుగు, మే 27, ప్రభాతవార్త :

బంజరుపల్లి ప్రాథమిక పాఠశాల పరిధిలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడమే కాక బంజరుపల్లి మరియు కొత్తగడ్డ గ్రామాల్లో బడిబాట కార్యక్రమం కూడా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ప్రభుత్వం నుండి విద్యార్థులకు అందిస్తున్న ఉచిత యూనిఫాం, పుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం మరియు ఆరోగ్య పరీక్షలు తదితర ప్రయోజనాలు వినియోగించుకుని ప్రభుత్వ పాఠశాలలో నే విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం కూడా చేపట్టడం జరిగింది. అంతేకాక ఉల్లాస్ కార్యక్రమం గూర్చికూడ అవగాహన కల్పిస్తూ గ్రామంలో నిరక్షరాస్యులు ఎవరూ కూడా ఉండకూడదని, ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు అయ్యేలా చూడటానికి ఉల్లాస్ కమిటీల ద్వారా గుర్తించడం జరుగుతుందని తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యాబోధన కూడా జరుగుతుంది అని, విద్యార్థులను అధిక సంఖ్య లో ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయించి ప్రభుత్వ పాఠశాల మనుగడకై సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ

నాయకులు మంగపేట మే26, ప్రభాత వార్త.



మంగపేట మండలం బోర్ నర్సాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రావుల రమేష్ తల్లి గారైన రావుల సమ్మక్క ఇటీవలే మృతి చెందగా ఈరోజు వారి స్వగృహంలో జరిగిన దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవిందా నాయక్, ములుగు జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు జిల్లా నాయకులు తాటి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, బోర్ నర్సాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ, పార్టీ నాయకులు, వసంత రెడ్డి, కర్రీ శ్యాంబాబు, గాదె శ్రీనివాస్ చారి , పూజారి శ్రీనివాస్, దంతానపల్లి నరేందర్, మూగల రమేష్, యర్రంశెట్టి రామకృష్ణ, అల్లే జనార్దన్, జగన్నాథం, దుర్గం ఏకాంతం, యూత్ నాయకులు సుంకోజు ప్రశాంత్,, సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా వారియర్స్ మునిగల నరేష్, పూజారి సతీష్ తదితరులు పాలుగోన్నారు,

## 27 వ తేదీ నుండిములుగు మండల రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారుల ఎంపిక లు

ములుగు, మే 26, ప్రభాతవార్త :



ములుగు మండలానికి చెందిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు ఈనెల 27 28వ తేదీలలో మండల సెలెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 27వ తేదీన ఎస్బిఐ ములుగు మరియు కెనరా బ్యాంక్ దేవగిరి పట్నం సర్వీస్ ఏరియా గ్రామాల దరఖాస్తుదారులు 28వ తేదీన యూపీఐ జంగాలపల్లి ఎస్బిఐ ఇంచెర్ల బిజెపి ములుగు సర్వీస్ ఏరియా గ్రామాలు దరఖాస్తుదారులు ఎంపీపీ ములుగు కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరై లబ్ధిదారుల ఎంపికకు సహకరించాలని ఆయన కోరనైనది. రాజీవ్ యువ వికాసం స్క్రీనింగ్ లో మధ్యవర్తులను దళారులను ఆశ్రయించవద్దని ఎంపీడీవో దరఖాస్తుదారులకు సూచించారు.

## దశదినకర్మకు హాజరైన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు భద్రయ్య

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలోని కేశవాపూర్ గ్రామానికి చెందిన గోవిందు రాజకుమార్ నానమ్మ ఇటీవలే మరణించగా సోమవారం దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబాన్ని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సందర్శించి మృతురాలి చిత్రపటానికి నివాళులు అర్పించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షి ంచారు. ఆమె కుమారుడు గోవిందు మొగిలిని మరియు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నాయకులు కంచు ప్రభాకర్, కంచు చంద్రమోళి, తెలంగాణ రజక సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ఒరుగంటి కుమారస్వామి, ఎన్ హెచ్ ఆర్ సి మండల అధికార ప్రతినిధి కంచు కుమారస్వామి, గ్రామ అధ్యక్షులు దేవనందుల రాజు, బి ఆర్ ఎస్ నాయకులు అన్న రవి, గుడికందుల కుమారస్వామి, గొల్లపెల్లి సతీష్, గ్రామస్తులు తిమ్మాపురం నాగరాజు, కంచు రవి, పాల్గొన్నారు.

## వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించాలి

**డాక్టర్ చీర్ల శ్రీకాంత్గొత్తికోయ గూడెంలో వైద్య శిబిరం**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

అడవి ప్రాంతంలో నివసిస్తున్న గొత్తికోయలు వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించాలని వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చీర్ల శ్రీకాంత్ అన్నారు. మండలం కేంద్రం శివారు అడవి ప్రాంతంలో ఎనిమిది కిలోమీటర్ల దూరంలో గల తొర్రి చింతలపాడు, రోలుబండ అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గొత్తికోయ గూడెంలో సోమవారం స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చీర్ల శ్రీకాంత్ వైద్య సిబ్బందితో కలిసి వేరువేరుగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. గూడెంలో నివాసం ఉంటున్న వారందరిని పరీక్షి ంచి అవసరమైన 62 మందికి పరీక్షలు చేసి మందులను అందజేశారు. గర్భిణీలు, చిన్న పిల్లలకు అవసరమైన టీకాలను వేశారు. అనంతరం డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో అడవి ప్రాంతంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుందని వాటి ద్వారా మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. వర్షాకాలంలో నీటి కాలుష్యంతో డయేరియా ఎక్కువగా ఉంటుందని దానిని నివారించేందుకు కాచి వడపోసిన నీటిని తాగాలని సూచించారు. ఎవరికైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ఆరోగ్య కార్యకర్తను గాని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి వైద్య సహాయం పొందాలన్నారు. ఎం ఎల్ హెచ్ పి నవీన్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ మోతిలాల్, ఏఎన్ఎం లు అనురాధ, స్వప్న, ఆశాలు సరోజన, మాధవి, సౌజన్య, ఇందిర, కవిత, సంపూర్ణ, శోభ పాల్గొన్నారు.

# వజ్రోత్సవాలను విజయ వంతం చేయాలి

**టి యు డబ్ల్యు జే హెచ్143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు. బి ఆర్ లెనిన్.**

**ఈనెల 31 హైదరాబాద్ జలవిహార్ లో జరిగే వజ్రోత్సవాల పోస్టర్లను అరుణ కన్వెన్షన్ హాల్ లో ఆవిష్కరణ**

*ఏటూరునాగారం రూరల్,మే 26, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎంతో కీలకంగా పనిచేసిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఈనెల 31వ తేదీన హైదరాబాద్ జలవిహార్ జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిలుపునిచ్చారు. సోమవారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని అరుణ కన్వెన్షన్ హాల్లో టి యు డబ్ల్యు జే హెచ్143 ములుగు జిల్లా కన్వీనర్ దూడబోయిన రాకేష్ అధ్యక్షతన



సమావేశం జరిగింది. టీజేఎఫ్ వజ్రోత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ, ములుగు జిల్లా తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలకంగా ములుగు జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు పనిచేశారని ఆయన అన్నారు. ఈ వజ్రోత్సవాలకు ప్రతి ఒక్కరు తరలిరావాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అక్రిడేషన్ కార్డులను గతంలో కంటే ఐదు రెట్లు ఎక్కువగా పెంచుకున్నామన్నారు. మనమంతా ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఏటూరు నాగారం సబ్ డివిజన్ సమన్వయ కమిటీని ప్రకటించారు. ములుగు జిల్లా కో కన్వీనర్లుగా ఎండీ. అఫ్జల్, నూక ప్రభాకర్, బాచినేని ప్రవీణ్, వసంత రమేష్, సభ్యులుగా అలువాల శ్రీనివాస్, జూపాక కృష్ణ, వేమ సురేష్, ఎండీ ఇషాక్, పసుపులేటి సతీష్, పాషా, కలకోట సంతోష్, బేతంచర్ల అశోక్, పర్వతాల లాలయ్య, గంట సర్వేశ్వరరావు, ఠాకూర్ ప్రతాప్, చల్లగొండ శ్రీకాంత్ రెడ్డి లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడ సత్యం, బట్టు గోపి, సుధాకర్, మహేష్, మల్లేష్, షాయక్, తిరుమల్, వసంత రమేష్, సాయి, మాదరి సురేష్, దామోదర్, వేణు, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు దిగబాటు కష్టాలు

**ట్రాక్ మిషన్లకు గంటకు రూ. 3500**

**కల్లాల నుండి ట్రాక్టర్లలో లారీల వద్దకు చేర్చడం**

**మరింత ఆర్థిక భారం పడుతుందంటున్న రైతులు**

**తమ సమస్యను ఎవరికి చెప్పుకోవాలంటు ఆవేదన**

**అకాల వర్షాలే శాపంగా మారాయి అంటున్న రైతన్న**

*ములుగు మే 26, ప్రభాతవార్త :*

అకాల వర్షాలు అన్నదాతలు నడ్డి విరుస్తున్నాయి. గత 15 రోజుల నుంచి వరుసగా కురుస్తున్న వర్షాలతో రైతన్న కుదేలవుతున్నాడు. ఏకధాటిగా వర్షాలు కురుస్తుండడంతో వరి పొలాలు దిగబాటుకు గురవుతున్నాయి. వరి పంటను కొద్దమనుకున్న రైతులకు దిగబాటు కారణంగా ఆర్థిక భారం పెరిగిపోతుంది. ములుగు జిల్లాలో ఇలాంటి పరిస్థితి కారణంగా జిల్లా రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వరి కోతలు కోసేందుకు టైర్ల మిషన్ గంటకు రూపాయలు 2000 తీసుకుంటారు. దిగబాటు ఉన్న వరి పొలాలలో కోత కోయాలంటే చైన్ మిషన్ అవసరం పడుతుంది చైన్ మిషన్ గంటకు రూపాయలు 3500 తీసుకుంటున్నారు. ప్రస్తుతం వర్షాల కారణంగా వరి పొలాలు దిగుబాటి ఉండడంతో రైతులు చైన్ మిషన్ల కోసం ఎగబడుతున్నారు. చైన్ మిషన్ల కొరత కారణంగా విధి లేని పరిస్థితిలో ఫోర్ వీల్ వరి కోత మిషన్లను వాడుతున్నారు. వరి పొలాలు దిగుబాటు లేనట్లయితే ఎకరం పొలం కోయాలంటే కనీసం గంట సమయం పడుతుంది. అకాల వర్షాలు ఈదురుగాలుల కారణంగా వారిపై నేల వాలింది. దీనికి తోడు దిగబట్టు కారణంగా ఒక ఎకరం పొలం కోయాలంటే కనీసం రెండు గంటల సమయం పడుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో 2000 ఎకరం పొలం కోయడానికి వినియోగించే సందర్భంలో వర్షాలతో దిగబాటు కారణంగా ఎకరం పొలం కోయడానికి కనీసం రెండు గంటల సమయం పడుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎకరానికి ..7,000 వరకు కోత మిషన్కే చెల్లించాల్సి ఉంటుందని వారు పేర్కొంటున్నారు. ఇక ఇది ఇలా ఉంటే వరి పొలాలు కోసిన తర్వాత ధాన్యాన్ని గ్రామ పొలిమేర్లలోకి తరలించి ఆరబెట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వర్షం కారణంగా కళ్ళల వద్దకు లారీలు వెళ్లలేని పరిస్థితి నెలకొనడంతో రైతులు ట్రాక్టర్లలో ధాన్యాన్ని లోడ్ చేసుకొని లారీల వద్దకు వెళ్లి లారీలలో ఎగుమతి చేస్తున్నారు. దీనితో ట్రాక్టర్ చార్జీలు హమాలీ చార్జీలు అదనంగా పడుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. అకాల వర్షాల కారణంగా తాము ఎనలేని ఇబ్బందులకు గురవుతున్నామని తమ ఇబ్బందులను పట్టించుకునే వారు ఎవరని రైతులు ఆవేదన చెందుతున్నారు.



## వైభవంగా మండల పూజా మహోత్సవం

**శరణు ఘోషతో మారు మ్రోగిన ధర్మశాస్త్ర ఆలయం**

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం:*



మండల కేంద్రంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో మండల పూజా మహోత్సవం సోమవారం కన్నుల పండుగ గా వైభవంగా నిర్వహించారు. గత నెల 16వ తారీఖున మండల కేంద్రంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ ప్రతిష్టా కార్యక్రమం భక్తజన సమూహం నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా సోమవారం నాడు మండల కాలం సందర్భంగా మండల పూజ మహోత్సవాన్ని భద్రకాళి దేవస్థానం అర్చకులు రామకృష్ణ శర్మ అర్చక బృందం ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి పంచామృత అభిషేకాలు నిర్వహించారు అనంతరం గణపతిహోమం నిర్వహించారు తదనంతరం గర్భగుడి శిఖర కలిశాభిషేకం అత్యంత కన్నుల పండుగగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమోగింది అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం ఏడు గంటల 30 నిమిషములకు మహా దివ్య పడిపూజ కార్యక్రమం ఆధ్యాంతం కన్నుల పండుగగా భజన కార్యక్రమాలతో భక్తి పారవశ్యంతోఆలయ ప్రాంగణం మారుమ్రోగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొలుసాని గౌరీ శంకర్ ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి బోడ సత్యం , కునూరు అశోక్ గౌడ్, వంగరి గోపి, బోడ శంకర్ గాదె. సత్యం గణేష్ వాసు వెలగందుల మాధవ్ బచ్చు సత్యనారాయణ అయ్యప్ప భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు






## సిబిల్ స్కోర్ కు సంబంధం లేకుండా రాజీవ్ యువ వికాస్ లోన్స్ ఇవ్వాలి

**వావిలాల జనార్ధన్ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు**

*ఏటూరు నాగారం రూరల్,మే 26, ప్రభాత వార్త :*



మండల కేంద్రంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశానికి బిజెపి మండల అధ్యక్షుడు వినుకోలు చక్రవర్తి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్ హాజరై మాట్లాడుతూ, రాజీవ్ యువ శక్తి అప్లై చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ పేద ప్రజలందరికీ రాజీవ్ యువ వికాస్ లోన్స్ సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా ఇవ్వాలని, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా లోన్స్ ఇవ్వాలని సూచించారు. అయినా ప్రభుత్వ అధికారులు సిబిల్ స్కోర్ ఉంటేనే లోన్స్ ఇస్తామని, స్రీనింగ్ టెస్టు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను గందరగోళానికి గురి చేస్తున్నారని, రాజీవ్ యువ శక్తి ఆన్లైన్లో అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి లోన్స్ ఇవ్వాల్సిందేనని ప్రభుత్వంలో ఉండే మంత్రులు బయట ప్రెస్ మీట్ లో ఒక రకమైన స్టేట్మెంట్ ఇచ్చి, అధికారులకు పంపించే ఉత్తర్వులలో మరో రకమైనది ఉంటుంది. కాబట్టి సిబిల్ స్కోర్ సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి లోన్ ఇవ్వాలని, ఇవ్వని యెడల భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కలుపుకొని కార్పొరేషన్ల భవనాల ముందు ధర్నాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి సత్యం గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు, కర్నే సంపత్ మండల ప్రధాన కార్యదర్శి, ఎలుకపెల్లి శ్రీనివాస్ మండల కార్యదర్శి, నరాల రవి మండల ఉపాధ్యక్షులు, బోడ రాజు, పోరెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు.

**ఇంటర్వ్యూల ప్రక్రియను పరిశీలించిన రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్.**

*ఏటూరునాగారం రూరల్,మే 26, ప్రభాత వార్త :*

రాజీవ్ యువ వికాసం స్కీంకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాయంలో ఎంపీడీవో రాజ్యలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. కాగా, మండలంలోని ఏటూరునాగారం, అల్లంవారిఘణపురం, చల్పాక, రొయ్యూర్, ముళ్లకట్ట, శంకరాజుపల్లి గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులకు ఎస్బీఐ బ్యాంక్ అధికారులు సిబ్బంది స్క్రీనింగ్ టెస్ట్ ను ప్రక్రియ నిర్వహించారు. అయితే, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ ఈ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఎస్బీఐ మేనేజర్, అధికారులు, సిబ్బంది, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థికాభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

*నల్లబెల్లి, మే 26, ప్రభాతవార్త*

మహిళల ఆర్థికాభివృద్ధికే కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.సోమవారం నర్సంపేట నియోజకవర్గ నల్లబెల్లి మండల మథర్ థెరిస్సా మహిళా సమాఖ్య సమావేశం అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి అధ్యక్షతన 16వ వార్షిక మహాసభ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నాడు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మహిళల ఆర్థికాభివృద్ధి కోసం మొట్టమొదటి సారిగా దేశ వ్యాప్తంగా గరిబీ హటావో కార్యక్రమానికి సమానంగా మహిళా సమృద్ధి యోజన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ఆ పథకాన్ని అమలు చేసే సమయంలోనే ఆమె మృతిచెందిందని ఆయన గుర్తు చేశారు. అనంతరం ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఎస్‌వై మహిళా సమృద్ధి యోజన పథకాన్ని కొనసాగించిందని ఆయన తెలిపారు. ప్రతి మహిళా ఆర్థికంగా ఎదిగేందుకు గ్రామాఖ్య సంఘాలు, మండల మహిళా సంఘాలు ఇందిరా క్రాంతి పథకం క్రింద అభ్యున్నతి చెందేందుకే మహిళలకు ప్రభుత్వం వడ్డిలేని రుణాలను అందజేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న కొన్ని



రంగాలలో వెనుకబడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాలకు 30లక్షల రూపాయల వడ్డి లేని రుణాన్ని అందజేసి దానికి మహిళా మండల సమాఖ్య నుండి కేవలం ఆరు లక్షల రూపాయలను కట్టేందుకు భాగస్వాములను చేసి ఆర్టిసి సంస్థలో అద్దె బస్సులను నడిపించే విధంగా వెసులుబాటు కల్పించిందని ఆయన పేర్కొన్నారు. మహిళా రైతులు వ్యవసాయానికి ఎలా పెట్టుబడి పెడుతున్నారో అదేవిధంగా కుటీర పరిశ్రమలకు ప్రభుత్వం అందించే వడ్డీలేని రుణాలను ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదుగడంతో పాటు సొసైటిలుగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆసియా ఖండంలోనే పేరుగాంచిన ములుకనూరు సొసైటిని ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళా ప్రభుత్వం అందించే పథకాలతో పాటు వడ్డిలేని రుణాలను సద్వినియోగ పర్చుకోవాలని ఆయన కోరారు.

అనంతరం గ్రామాఖ్య సంఘాలకు పదికోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. మథర్‌థెరిస్సా మహిళా సమాఖ్య కార్యవర్గానికి అధ్యక్షురాలుతో పాటు కార్యవర్గానికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం అధికారులు, మహిళా సమాఖ్య పాలకమండలి ఎమ్మెల్యే దొంతికి మొక్కను బహూకరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, అదనపు డిఆర్‌డివో రేణుకదేవి, డిపిఎం అనిత, స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో నర్సింహమూర్తి, మార్కెట్ కమిటి డైరెక్టర్ జ్యోతి, కోశాధికారి రమాదేవి, ఎపిఎం సునిత, సిసి కవిత, పద్మ, మండలంలోని అన్ని గ్రామైఖ్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ఇన్నోవేటివ్ తో ఆలోచన చేసి ఉపాధి పొందుతున్న మధుకర్

## పుష్కరాలలో అవకాశం కల్పించిన కలెక్టర్ కు అభినందనలు తెలిపిన మధుకర్

## ఉపాధి కల్పనకు ఇలాంటి యూనిట్స్ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలి..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## కంకులు తిని అభినందించిన జిల్లా కలెక్టర్

*కాళేశ్వరం, మే 26, ప్రభాతవార్త*

మొక్క జొన్నలు కాల్చడం, ఉడికించడం మరియు మొక్క జొన్నతో వివిధ రకాల తిను బండారాలు చేయడం లాంటి ఇన్నోవేటివ్ తో ఆలోచన చేసి రౌతు మధుకర్ ఉపాధి పొందుతున్నట్లు తెలిపారు.చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన మధు బి టెక్ (సివిల్ ఇంజినీరింగ్) విద్యానభ్యసించారు. ఆర్థిక ఇబ్బందులు వల్ల విద్యాబ్యాసం మధ్యలో మానేయాల్సి వచ్చింది.స్వయం ఉపాది కొరకు ఆలోచన చేసిన మధుకర్ 50 వేల రూపాయల విలువతో విద్యుత్తు ద్వారా మొక్క జోన్న కంకులు కాల్చి, ఉడికించే యంత్రాన్ని కొనుగోలు చేశారు. ఈ యంత్రం వినియోగం ద్వారా త్వరగా కంకులు కాల్చడం, ఉడికించడం చేస్తూ ఉపాధి పొందుతున్నారు. నెలకు 30 నుండి 50 వేల రూపాయల వరకు ఆదాయం వస్తుందని మధుకర్ తెలిపారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా డీఆర్డీఓ ద్వారా కేటాయించిన స్టాల్ లో మొక్క జొన్నలు విక్రయిస్తూ ఆదాయం పొందానని ఈ అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి స్టాల్ పరిశీలించి కాల్చిన మొక్క జొన్న కంకులు తిని బావున్నాయని అభినందించారని తనకు ఇదొక ప్రేరణగా నిలిచిందని తెలిపారు. మహిళా సంఘాలకు ఉపాధి కల్పనకు ఇలాంటి యూనిట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్డీఓ కు సూచించారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

## మరపురాని రోజులను నెమరువేసుకుని

## ఉపాధ్యాయులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

*మంగపేట మే26, ప్రభాతవార్త.*



మండలంలోని కమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999 2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన వారు ఇప్పుడు ఎక్కడో ఉద్యోగాలు చేసుకుంటూ, ఇతర పనులు చేసుకుంటూ ఉన్నత స్థానాల్లో ఉన్నారని చూసిన వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులు ఆనంద పడ్డారు. ఉపాధ్యాయుల యోగ క్షేమాలు అడిగి విద్యార్థులు అడిగితెలుసు కు న్నారు. అదే విధంగా చిన్నప్పటి నుండి కలిసి చదువుకున్నారు. వారు ఇ ప్పుడు ఎక్కడ ఉన్నారు ఏమీ చేస్తున్నారు, ఎలా ఉన్నారు అని అందరూ కలుసుకుని చదువుకున్న రోజులు గుర్తుచేసుకుని మిత్రులు అందరూ సరదాగా గడిపారు. చదువు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. 19992000 సంవత్సరంలో చదివిన విద్యార్థులు పదవ తరగతి పూర్తయ్యి 25 సంవత్సరాలు కావడంతో పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తరువాత సుమారు 25 సంవత్సరాల తరువాత అందరూ ఒకే వేదికపై కలుసుకుని చిన్ననాటి గత స్మృతులను నెమరు వేసుకున్నారు.ఉద్యోగ వ్యాపార రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడి వాళ్ళ రెండున్నర దశాబ్దాల తపవాత కలవడంతో వాళ్ళ ఆనందానికి అవధులు లేకుండా పోయింది, ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అందరూ కలిసి అక్కడ ఏర్పాటు చేసిన బోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తలారి దుర్గా ప్రసాద్, దామోదర్, సారేష్, బిక్షపతి, రమేష్, కృష్ణయ్య, సుబ్రమణ్యం, క్రిష్ణ, రఘువీర్, గణేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పని చేయడంతోనే పుష్కరాలు విజయవంతం

## పుష్కరాలు ప్రశాంతంగా ముగియడం

## జిల్లా పౌరుల క్రమశిక్షణకు నిదర్శనం

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*కాళేశ్వరం, మే 26, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాళేశ్వరంలో 12 రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించిన సరస్వతి పుష్కరాలు సోమవారం విజయవంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పుష్కరాల నిర్వహణలో భాగంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయడం ద్వారా భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తగిన ఏర్పాట్లు చేయగలిగామని తెలిపారు.గత 12 రోజులుగా లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమంలో సరస్వతి పుష్కర స్నానాలు ఆచరించి, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. భద్రత, శుభ్రత, వైద్య సేవలు, తాగునీరు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలలో అన్ని విభాగాల సిబ్బంది కృషిని కలెక్టర్ ప్రశంసించారు.పుష్కరాల ఉత్సవాన్ని మరింత ప్రత్యేకంగా సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం భక్తులను మంత్ర ముగ్ధులను చేసింది. ఈ హారతిని నిర్వహించిన కాశీ పూజారులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో పాలుపంచుకున్న ప్రతి శాఖ అధికారులకు, మీడియాకు, సేవలందించిన స్వచ్ఛంద సంస్థల సభ్యులకు మరియు శాంతి పూర్వకంగా పాల్గొన్న భక్తులకు కలెక్టర్ రాహుల్ శర్మ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.పుష్కరాలు ప్రశాంతంగా ముగియడం జిల్లా పౌరుల క్రమశిక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు.

# 12 హోమాలు ప్రజల ఆర్థిక అభివృద్ధికి శుభపరిణామాలు

## దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్

## వైభవంగా నిర్వహించిన హోమాలు

## పూర్ణాహుతితో ముగింపు..

*కాళేశ్వరం, మే 25, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రజల సంపద, ఆరోగ్యం, వృద్ధి, పాడిపంటల శుభఫలితాల కోసం 12 రోజుల పాటు వైభవంగా నిర్వహించిన హోమాలు నేడు పూర్ణాహుతితో ముగిశాయి. సోమవారం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఈ మహా పర్వదినంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ వెంకటరావు, ఈఓ మహేష్ పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ 12 హోమాలు ప్రజల ఆర్థిక, శారీరక శ్రేయస్సు మరియు వ్యవసాయోత్పత్తి అభివృద్ధికి శుభపరిణామాలు కలగాలని ఆకాంక్షతో నిర్వహించినట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. వేదపండితులు శాస్త్రోక్తంగా పూర్ణాహుతి సందర్భంగా శాంతి, ఐశ్వర్యం, సమృద్ధిని కోరుతూ విశేష పూజలు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు చేశారు.



## ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు లొకేషన్ రావడంలేదు

**బచ్చన్నపేట, మే 26 ప్రభాతవార్త :**
సాల్వాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లొకేషన్ రావడంలేదని లబ్ధిదారులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. సాల్వాపూర్ గ్రామం బచన్నపేట మండలంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపికైంది. ఇందులో భాగంగా తమ గ్రామానికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరైనవని, ఇందులో కొందరు లబ్ధిదారులు బెస్మిట్ లెవల్ వరకు కట్టుకున్నారు. ఇప్పుడు వారికీ లొకేషన్ రావడం లేదని, బేస్మిట్ కట్టి రెండునెలలు గడుస్తున్నందున చాలా ఇబ్బందులు పడుతున్నాంమని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. లొకేషన్ రానందున మిగతాపని జరగడం లేదని, వర్షాకాలం వచ్చినందున ఇల్లులేక ఇబ్బంది పడుతున్నామన్నారు, ఇప్పటికైనా అధికారులు మా ఇంటికి సంబంధించిన లొకేషన్ సమస్యను పరిష్కరించాలని లబ్ధిదారులు కోరారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన వారిలో బ్ధిదారులు కొంతం జయంతి, తిగుళ్ళ అంజలి, సబుస్ అనిత, కీసరి కమలమ్మ, బత్తిని నవనీత, మద్దిరం లక్ష్మీ, మంజ కవిత తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం హుండీ ఆదాయం రూ.66వేలు

**నర్మెట, మే 26 ప్రభాతవార్త:**
నర్మెట మండలకేంద్రంలోని కాకతీయుల కాలంనాటి అతిపురాతన శివాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోగా ఆలయకమిటీ చైర్మన్ గంగం



నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో నూతన ఆలయాన్ని నిర్మించారు. కాగా, సోమవారం హుండీ లెక్కింపు చేపట్టగా త్రైమాసిక ఆదాయం రూ.66వేలు వచ్చిందని ఆలయ చైర్మన్ గంగం నరసింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు జంగిటి అంజయ్య, రంగరాజు వెంకటరమణారావు, దాన్నారపు మురళి, కొండ బాలయ్య, ప్రజ్ఞాపురం శ్రీధర్, చిర్ర వెంకటరెడ్డి, కల్లూరి గణేష్, బై రోజ్ ఉపేందర్, తిరుపతి, ప్రజ్ఞాపూర్ నర్సింహులు, ఆలయ పూజారి పార్నంది సతీష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**రఘునాథపల్లి, మే 26 ప్రభాతవార్త:**
రఘునాథపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో వాస్తవంగా విచారణ జరిపి అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని సిపిఐపార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న, సిపిఐ పార్టీ మండలకార్యదర్శి కావటి యాదగిరి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ఎదుట సిపిఐ పార్టీ మండలకార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అది సాయన్న పాల్గొని అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటా యించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించి ఎంపీడీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ అది సాయన్న, మండల కార్యదర్శి కావటి యాదగిరి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో కంచనపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి 8 ఏళ్ళు గడిచిన ఇప్పటివరకు అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో గత ప్రభుత్వం విఫలమైందని వారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐపార్టీ ఆధ్వర్యంలో ఇండ్లులేని నిరుపేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు పంచడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐపార్టీ మండలసహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం, సిపిఐ నాయకులు పసుల దానియేలు, నాల్కపల్లి దావీదు, గొంగళ్ల వెంకటయ్య, సుధాకర్, కవిత, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## చివరి రోజు భక్తజన ప్రయాణికుల హోరు

**కాళేశ్వరంలో సోమవారం తో ముగిసిన పుష్కరాలు**

**చివరిరోజు భారీగా పెరిగిన ఆర్టీసీ పుష్కర ప్రయాణికులు**

**ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన పుష్కర ప్రయాణికులకు కృతజ్ఞతలు**

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

**మే 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**
సరస్వతి పుష్కరాలు సందర్భంగా 12 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా



ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన పుష్కర ప్రయాణికులకు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను కృతజ్ఞతలు తెలియజేశారు. చివరి రోజు సోమవారం ఆర్టీసీ పుష్కర ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. మొదటిరోజు 15. 5. 2025 న అప్ అండ్ డౌన్ 240 ట్రిప్పులకు 7485 మంది, రెండవ రోజు 16. 5. 2025 న 457 ట్రిప్పులకు 18807 మంది, మూడవరోజు 17. 5. 2025 న 499 ట్రిప్పులకు 22193 మంది, నాల్గవ రోజు 18. 5. 2025 న 743 ట్రిప్పులకు 37446, ఐదవ రోజు 19. 5. 2025 న 617 ట్రిప్పులకు 29629, ఆరవ రోజు 20. 5. 2025 న 523 ట్రిప్పులకు 22082, ఏడవ రోజు 21. 5. 2025 న 733 ట్రిప్పులకు 37024 ఎనిమిదో రోజు 22. 5. 2025 న 723 ట్రిప్పులకు 37223 9వ రోజు 23. 5. 2025 న 879 ట్రిప్పులకు 49757 మంది, పదవరోజు 24. 5. 2025 న 1159 ట్రిప్పులకు 68575 మంది, 11వ రోజు 25. 5. 2025 న 769 ట్రిప్పులకు 52000 మంది , 12వ రోజు 687 ట్రిప్పులకు 40090 మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించారు అని అన్నారు. సరస్వతీ పుష్కరాలకు 12 రోజులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ఆర్టీసీ ని ఆదరించిన ప్రయాణికులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రయాణికులను క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చిన ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు, పుష్కరాలకు ఆర్టీసీకి సహకరించిన పోలీస్ సిబ్బందికి, ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బందికి, ఆర్టీసీ అధికారులకు, సూపర్వైజర్లకు, మెకానిక్ సిబ్బందికి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## త్రాగునీరు లేని చలివేంద్రం

**హసన్ పర్తి, మే 26, ప్రభాతవార్త.**
66వ డివిజన్ హసన్ పర్తి అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం పరిస్థితి చూస్తే నిజంగా విచారకరం. నీళ్ల లేని చలివేంద్రం ను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. ఎండ తీవ్రత భరించలేక చలివేంద్రం వద్దకు వస్తున్న బాటసారులకు త్రాగునీరులేని చలివేంద్రం దర్శనమిస్తుంది. ఈ చలివేంద్రాన్ని సాక్షాత్తు వరంగల్ జి డబ్ల్యూ ఎం సి ఏర్పాటు చేసింది కావడం కావడం విశేషం. ఈ చలివేంద్రం పరిస్థితిపై భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యామ్ స్పందిస్తూ జి డబ్ల్యూ ఎం సి పరిధిలో మొత్తం ఎన్ని చలివేంద్రాలు ఉన్నాయి? వాటి నిర్వహణకు ఎలాంటి నియమాలు ఉన్నాయి? వాటర్ సూపర్వైజర్ నీ ప్రశ్నిస్తే రోజుకు రెండు క్యాన్లు మాత్రమే అంటూ సమాధానం ఇవ్వడంతో పాటు కాంట్రాక్టర్ ఎవరో తెలియదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన తెలిపాడు. ప్రజా సొమ్ముతో ఏర్పాటైన ఈ చలివేంద్రాలు ఎందుకు ప్రజలకు సరిగ్గా ఉపయోగపడటం లేదు? బాధ్యత ఏది? దీనిని వెంటనే పరిష్కరించాలి డివిజన్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.







## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్**

**ప్రభాత వార్త,సుబేదారి**
గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని (టి డబ్ల్యూ జె ఎఫ్)తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు టి వి రాజు



అన్నారు.సోమవారం హనుమకొండ కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ హనుమకొండ జిల్లా సభ్యులు ప్రస్తుత పాలక వర్గం పదవీకాలం కాల పరిమితి పూర్తి అయి 2 సంవత్సరాల, 3 నెలల కాలం గడిచినదని వెంటనే ఎన్నికలను నిర్వహించాలని కోరారు.బైలా ప్రకారం ప్రస్తుత ప్రెస్ క్లబ్ కమిటీని రద్దుచేసి నూతన కమిటీని ఎన్నుకొనుటకు షెడ్యూల్ విడుదల చేయడానికి చర్యలు తీసుకోవాలని ఇంచార్జి అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ కు వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లాతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడరేషన్, రాష్ట్ర కార్యదర్శి బొక్కా దయాసాగర్, హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి వి రాజు, గోపాల్, సభ్యులుదామెర రాజేందర్, రాజేష్,దామెర వెంకటేష్, అంకేశ్వరపు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ లో బడిబాట

**భీమదేవరపల్లి మే 26 ప్రభాతవార్త:**
మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో బడిబాట కార్యక్రమం ప్రభుత్వ ఉపాధ్యాయులు నిర్వహించారు. సోమవారం రోజున బడిబాట కార్యక్రమానికి అధ్యక్షుడిగా బండారీ మార్కండేయ ప్రారంభించగా కాంప్లెక్స్ హెచ్ఎం రవి ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం పాఠ్యపుస్తకాలు నోట్బుక్స్ కంప్యూటర్తో ఆంగ్ల విద్యాబోధన అందించబడుతుందని అన్నారు.ప్రభుత్వ బడుల్లో చదివే పిల్లలు సత్తా చూపే పిడుగులని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్య ప్రభ కొమురయ్య శ్రీదేవి రాధిక తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



# జనగామ వార్త

## ప్రశాంతంగా ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**జనగామ టౌన్, మే 26 ప్రభాతవార్త :**

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ఐదవరోజు ప్రశాంతంగా కొనసాగాయని డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం మొదటి సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు మొత్తం 1111మంది విద్యార్థులకు గాను 78మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు కాగా, 1033మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం రెండో సంవత్సరం విద్యార్థుల పరీక్షకు మొత్తం 417మంది విద్యార్థులకు గాను 25మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 392మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. సోమవారం జరిగిన పరీక్షా కేంద్రాలలో ఫ్లయింగ్ స్క్వాడ్ జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గడ్ పరీక్ష కేంద్రాలను సందర్శించారని, డెక్ సభ్యులు జనగామ, దేవరుప్పుల, కొడకండ్ల పరీక్ష కేంద్రాలను సందర్శించారన్నారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.జితేందర్‌రెడ్డి జనగామ, దేవరుప్పులలోని పరీక్ష కేంద్రాలు సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని ఆయన తెలిపారు.

## సమ్మర్‌క్యాంప్ శిక్షణకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**రఘునాథపల్లి, మే 26 ప్రభాతవార్త:**

రఘునాథపల్లి మండలంలోని కోమల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల "యువఇండియా సమ్మర్‌క్యాంప్" యొక్క ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. సమ్మర్ క్యాంపు ఈనెల 8నుండి 26వరకు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. వేసవి సెలవుల్లో పిల్లల సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ శిక్షణా శిబిరంలో 50మంది పిల్లలు చురుకుగా పాల్గొన్నారని ప్రధానోపాధ్యాయులు నర్సింహులు తెలియచేశారు. ఈక్యాంప్‌లో ఫన్‌మ్యాథ్స్, కంప్యూటర్, గణిత బేసిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్, క్రాఫ్ట్, ఓరిగామి, కరాటే, డాన్స్, శ్రేష్ఠమైన హస్తలేఖన అభ్యాసం, డ్రాయింగ్, పెయింటింగ్, మెహందీ డిజైన్లు, సైన్స్ యాక్టివిటీస్, అల్లికలు, మైండ్ గేమ్స్, పజిల్స్, ఆటలు వంటి ఎన్నో అంశాల్లో శిక్షణ అందించబడిందని, పిల్లలు ఎంతోఉత్సాహంగా పాల్గొని తమ వేసవి సెలవులను సార్థకంగా గడిపారని సీనియర్ టీచర్ ధారణ సత్యప్రకాశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ చైర్‌పర్సన్ లావణ్యఆలం, రమ, సీఆర్‌పీ జ్యోతి, శిక్షణదారులు సరిత, తరుణ్, సౌజన్య, వంశీకృష్ణ, వంశీ, కళావతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేయడంతో పాటు, ప్రతి విద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తంచేస్తూ శిక్షణబృందానికి కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజావాణి ఆర్జీలపై ప్రత్యేక దృష్టిసారించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజావాణిలో ఫిర్యాదు దారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల పట్ల సత్వర పరిష్కారానికి కృషిచేయాలని ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 85ఆర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగిన చర్యలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటిని పెండింగ్‌లో లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి అనంతరం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆయాశాఖల జిల్లా అధికారులందరితో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో రాజీవ్ యువవికాసం పథకంకింద వచ్చిన దరఖాస్తులను బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల్లోని ఉపకులాల వారీగా పారదర్శకంగా యువవికాసం యూనిట్లకు అర్హుల ఎంపిక ప్రక్రియ నిర్ణీత గడువులోగా నిశితంగా పరిశీలించి, త్వరగా పూర్తిచేయాలని, అధికారులు సమష్టిగా పనిచేసి, అర్హులందరికీ పథకం అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరిస్తూ నిరుపేదలకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరగాలని, పేదలకు మాత్రమే పథకం అందేవిధంగా కృషి చేయాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ప్రత్యేక ఉపకలెక్టర్‌లు సుహాసిని, హనుమాన్ నాయక్, డీఆర్‌డీఓ వసంత, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, గృహ నిర్మాణ శాఖ అధికారి మాతృనాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

### - భూ భారతిలో సర్వేయర్ల పాత్ర ఎంతోకీలకం

### - జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

**జనగామ టౌన్, మే 26 ప్రభాతవార్త :**

భూ భారతిలో సర్వేయర్ల పాత్ర ఎంతోకీలకం అని, లైసెన్స్ సర్వేయర్ల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్ తెలిపారు. సోమవారం జిల్లాలోని యశ్వంతాపూర్ పరిధిలోగల క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో లైసెన్స్ సర్వేయర్‌ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ మెటీరియల్‌ను సర్వేయర్‌లకు అందించి శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడుతూ లైసెన్సు సర్వేయర్‌లుగా శిక్షణ పొందేందుకు గాను ఐటిఐ, సివిల్ ఇంజనీరింగ్ చేసిన జిల్లాకు చెందిన (225) మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, వీరందరికీ అనుభవజ్ఞులైన వారిచే సర్వే శిక్షణను 50రోజుల పాటు అందిస్తారని, ఈ లైసెన్స్ సర్వేయర్లకు భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు, తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తారని తెలిపారు. పౌరుల భూసంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి భూమి హక్కుల రికార్డుచట్టం- 2025ని అమలులోకి తీసుకవచ్చిందన్నారు. భూముల లావాదేవీలు జరిగినప్పుడు సర్వేచేసి, హద్దులను నక్షాలో పొందుపరిచిన తర్వాత రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, దీంతో తగాదాలకు చోటు ఉండదని వివరించారు. సర్వేయర్‌లు శ్రద్ధగా ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వారికి పరీక్ష పెట్టి, అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ధ్రువీకరణపత్రం ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భూములు, సర్వే ఏడీ మన్యంకొండ, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.



## సిటీస్కాన్ ఇన్స్టాల్‌కి గ్రీన్‌సిగ్నల్..!

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**జనగామ టౌన్, మే 26 ప్రభాతవార్త :**

మరో 15రోజుల్లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కొత్త సిటీస్కాన్ ఇన్స్టాల్ ప్రక్రియ పూర్తవుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇఆర్‌బీఐఎస్ కంపెనీకి సంబందించిన కొత్త సిటీ స్కాన్ మంజూరు అయినప్పటికీ పాత స్కాన్‌మిషన్ ఎలాపడితే అలా తొలగించి పక్కన పెట్టడం వల్ల ఆసుపత్రిలో ఉన్న వారికీ రేడియేషన్ ఇబ్బందులు ఎదురవుతాయని, ఇన్నిరోజులు కొత్త మిషన్‌ని ఇన్స్టాల్ చేయలేదన్నారు. బయోమెడికల్ ఇంజనీరింగ్ కమిటీ ఆసుపత్రిని సందర్శించి కొత్త మిషన్ ఏర్పాటుకి సంబందించిన అంశాలను పరిశీలించి పాత మిషన్‌ను జాగ్రత్తగా ఎలాంటి రేడియేషన్ ఇబ్బందులు తలేత్తకుండ తొలగించాలని టీఎస్ఎంఐడీసీకి రిపోర్ట్ అనంతరం గతవారం పాతమిషన్ తొలిగించి కొత్త ది ఇన్స్టాల్ చేసేందుకు అనుమతి లభించిందని, ఈ ప్రక్రియ సోమవారం నుండే మొదలు అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తి అవ్వడానికి 15రోజులు పడుతుందని, ఆ తర్వాత నిరుపేద రోగులకు సిటీస్కాన్ సేవలు అందుబాటులో వస్తాయని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.



## ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

**తరిగొప్పుల, మే 26 ప్రభాతవార్త:**

స్థానిక ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరిగొప్పులలో సోమవారం విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు వినూత్నమైన కార్యక్రమాలతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బానోతు రవీందర్ ఆధ్వర్యంలో ఈనెల8 నుండి 26 వరకు 15రోజుల పాటు జరిగిన వేసవి శిబిరాల వినోద కార్యక్రమం ముగింపు సమావేశమును విజయవంతంగా నిర్వహించారు. ముగింపు సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సమ్మర్ క్యాంపు విద్యార్థులు వివిధ ప్రదర్శన కళలను నేర్చుకోవడంలో చాలా ఆనందంగా గడిపారని, ఈవేసవి శిక్షణా శిబిరం సెలవులలో విద్యార్థుల జ్ఞాన సముపార్జనకు మరింత దోహదం చేస్తూ ఉత్సాహపరిచిందని, ముగింపు రోజున శిబిరం యొక్క ఆనందం రెట్టింపుఅయి, ఆనందంగా నేర్చుకుంటున్నందుకు ప్రతి ఒక్కరూ సంతోషించారన్నారు. విద్యార్థులు తమప్రతిభను అందరిముందు చాలా శ్రద్ధగా ప్రదర్శించారని, ఒరిగామి, సృజనాత్మకత, భాషా నైపుణ్యాలు, ధ్యానం, కరాటే, గణిత మూలాలు, యోగ, ఇండోర్ గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొనేందుకు వేసవి శిబిరాలు దోహదం చేసాయని అన్నారు. శిబిరాన్ని వినియోగించుకుని వ్యక్తిగత నైపుణ్యాలు, క్రమశిక్షణ అలవర్చుకోవడం జరిగిందని, విద్యార్థులు లక్ష్యాలను సాధించాలంటే క్రమబద్ధమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, పాఠశాలలోని అన్నిరకాల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని, ఈ సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ప్రతిభ, ఉత్సాహంతో నిండిన పిల్లలను చూసి ఉత్సాహంగా ఆనందించిన తల్లిదండ్రులందరి నుండి పాఠశాల ప్రోత్సాహకరమైన ప్రతిస్పందన, ప్రశంసలను పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గొపగొని సంధ్య, గునిగంటి యాదగిరి, బీమ్రెడ్డి రవీందర్‌రెడ్డి, నాగపురి వీరస్వామి, యాటేల్లి విక్రాంత్, ఎర్రవల్లి ప్రదీప్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తాం

**- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*దుగ్గొండి, మే 26, ప్రభాతవార్త*

మున్నూరుకాపు సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం సత్యసాయి మున్నూరుకాపు సేవా సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరుకాపు కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం



చేయిస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే దొంతిని బొకెలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు గై రాజు, ఉపాధ్యక్షులు శంకేషి మణి, కార్యవర్గ సభ్యులు శంకేషి స్వామి, రవి, కామిశెట్టి రవి, మాజీ అధ్యక్షులు శంకేషి రమేష్, మాజీ ఉపాధ్యక్షులు కొమ్ము లక్ష్మయ్య, మాజీ ప్రధాన కార్యదర్శి శంకేషి రాజ్‌కుమార్, సభ్యులు అడువ బుచ్చయ్య, కూరతోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## విత్తన దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు

*నల్లబెల్లి, మే 26, ప్రభాతవార్త*



నల్లబెల్లి మండల కేంద్రంలోని పలు షాపులలో విత్తన దుకాణాలను సోమవారం జిల్లా టాస్క్‌ఫోర్స్ తనిఖీలు నిర్వహించింది. దీనిలో భాగంగా విత్తన ప్యాకెట్, రిజిస్టర్లు, విత్తన లైసెన్సులు, బిల్లు బుక్స్, స్టాక్ బోర్డును తనిఖీ చేశారు. టాస్క్ ఫోర్స్ అధికారి సహాయ సంచాలకులు బి.శ్రీనివాస్ మాట్లాడుతూ విత్తనాలు అధిక ధరలకు అమ్మొద్దు అని, నిబంధనలు అతిక్రమిస్తే కచ్చితంగా రశీదు ఇవ్వాలని, అందరూ విత్తన చట్టాలని పాటించాలన్నారు. విడిగా విత్తనాలు అమ్మొద్దు అని నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతు వారిగా విత్తన విక్రయాలను రిజిస్టర్‌లో రాయాలని సూచించారు. టాస్క్ ఫోర్స్ సభ్యులు అయిన వ్యవసాయ అధికారి కె.రంజిత్ రెడ్డి, పిఎస్‌ఐ జి.రామ్మోహన్, పోలీస్ సిబ్బంది, స్థానిక వ్యవసాయ అధికారి రజిత బన్న, డీలర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

*దుగ్గొండి, మే 26, ప్రభాతవార్త*



బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె అహ్మద్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం దుగ్గొండి హైస్కూల్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే మధ్యాహ్న భోజనం, ఉపకారవేతనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతుల ద్వారా ఉపాధ్యాయులు బోధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిని, లీలావతి, మహేష్, సంధ్యారాణి, విజయలక్ష్మి, అంగన్‌వాడి టీచర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## చర్చి ఫాదర్ మృతిపట్ల సంతాపం

*చెన్నారావుపేట, మే 26, ప్రభాతవార్త*

చర్చి ఫాదర్ మృతిపట్ల మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామస్తులు సంతాపం ప్రకటించారు. గ్రామానికి చెందిన ఏటుకూరి రసాయేల్ నల్గొండ జిల్లా కొండమల్లెపల్లిలో చర్చిఫాస్టర్‌గా పనిచేస్తున్నారు. కాగా అక్కడే ఫాస్టర్ ఆదివారం మృతిచెందారు. ఈ మేరకు స్వగ్రామం తిమ్మరాయినిపహాడ్‌లో మాజీ సర్పంచ్ కొండవీటి పావని, ప్రదీప్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఫాస్టర్ మృతిపట్ల సంతాపం ప్రకటించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చర్చిఫాదర్‌తో పాటు ఆయన చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలంటూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డిమాస్ కిషోర్, పుట్టి భాస్కర్, మల్లవరపు శౌరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

*దుగ్గొండి, మే 26, ప్రభాతవార్త*




మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో పదహారవ వార్షిక మహాసభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుండి రుణాలు పొంది గ్రామాల్లో కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులను పెట్టే విధంగా చేస్తామన్నారు. అనంతరం మహిళా సంఘాలకు 12 కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట డైరెక్టర్లు దంజ్యానాయక్, రామారావు, అడిషనల్ డిఆర్‌డివో రేణుకదేవి, డిపిఎం అనిత, ఎంపిడివో డా.అరుందతి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఏపిఎం ఐబి వేణుగోపాల్, ఎపిఎం రాజ్‌కుమార్, సీబివో ఆడిటర్ వెంకట్, సమాఖ్య అధ్యక్షురాలు లలిత, కార్యదర్శి రజిత, కోశాధికారి సావిత్రి, సీసీలు పద్మ, బాబు, సంధ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఆకలి కేకల బహిరంగ సభను విజయవంతం చేయాలి

*దుగ్గొండి, మే 26, ప్రభాతవార్త*

నేడు హైదరాబాద్‌లో జరిగే ఆటో ఆకలికేకలు బహిరంగ సభను విజయవంతం చేయాలని దుగ్గొండి, తాడు మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణగౌడ్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో సోమవారం హైదరాబాద్‌లో జరిగే ఆటో ఆకలి కేకలు బహిరంగ సభను విజయవంతం చేయాలని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2023 ఎన్నికల్లో పాలకులు మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేర్చాలన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం వల్ల వంద మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఆటో డ్రైవర్లు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తాడు మండల కార్యదర్శి దండు రాజు, మేక అనిల్, బత్తుల బాబు, సాంబరాజు, చిరంజీవి, గోవిందరాజు, కుమార్, కే.రాజు, దండు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## బాలుడి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

*నర్సంపేట, మే 26, ప్రభాతవార్త*



బాలుడి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం అందజేశారు. నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణానికి చెందిన 15వ వార్డులోని ఒర్సు సౌమ్య కుమారుడికి ఆరోగ్య సమస్యతో సర్జరీ జరగడం జరిగింది. అందుకుగాను సీఎం రిలీఫ్ ఫండ్ కింద 60వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా చైర్మన్ ఒర్సు తిరుపతి, ఒర్సు శ్రీనివాస్ సుగుణ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జాతీయ సదస్సును జయప్రదం చేయాలి

*నల్లబెల్లి, మే 26, ప్రభాతవార్త*



ఎమ్మార్పీఎస్ జాతీయ సదస్సును జయప్రదం చేయాలని ఎంఎస్‌పి వరంగల్ జిల్లా ఇంచార్జి సొట్ట నరేంద్ర బాబు మాదిగ అన్నారు. సోమవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నల్లబెల్లి మండల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎస్‌పి జాతీయ నాయకులు, వరంగల్ జిల్లా ఇంచార్జి సొట్ట నరేంద్ర బాబు మాదిగ పాల్గొన్నారు. ఈ సమావేశానికి పద్మశ్రీ అవార్డు స్వీకరించి, ఈనెల 31న ఢిల్లీ నుండి నేరుగా వరంగల్‌కు రాబోతున్న ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగకి భారీ ఎత్తున స్వాగతం పలకడం, ఆరోజే వరంగల్‌లో జరగనున్న ఎమ్మార్పీఎస్ జాతీయ సదస్సును జయప్రదం చేయడానికి జరగాల్సిన ప్రచారం, జనసమీకరణ, మండల నాయకుల పని విభజనపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఎంఎస్‌పి వరంగల్ జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు ప్రణయ్ దీప్ మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, మండల సీనియర్ నాయకులు బొట్ల ప్రతాప్, కెర్నెల్, మండల అధ్యక్షులు అనిల్, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు బట్టు సాంబయ్య, శ్రీనివాస్‌లతో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

## గర్భిణి స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

*దుగ్గొండి, మే 26, ప్రభాతవార్త*

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మనిచ్చే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక ఆరోగ్య అధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం, మందులు, పారితోషికం ప్రభుత్వం అందజేస్తుందన్నారు. సర్కారు దావఖానలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా పాటుపడుతామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే వర్షాకాలంలో మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. గ్రామాల్లో గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, హెచ్‌వి సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఎల్టి స్వప్న, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఏఎన్ఎంలు రజిత, సునిత, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, సాయికృష్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన పాలన

నడిగూడెం, మే 26, ప్రభాతవార్త: నియంత పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ ఈ దేశానికి అత్యంత ప్రమాదకరంగా తయారయ్యారని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం నడిగూడెం మండలం శ్రీరంగాపురం గ్రామంలో లో ఎస్కే సైదా హుస్సేన్ అధ్యక్షన జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ సార్వభౌమాధికారాన్ని నియంతృత్వంగా ప్రధాని నరేంద్ర మోడీ వాడుకుంటున్నారని విమర్శించారు. బిజెపి ఆర్ఎస్ఎస్ కనుసైగల్లో దేశ ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉద్రిక్తత వాతావరణాన్ని నెలకొల్పుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యహితంగానే మతోన్మాద పాసిజం మును అడ్డం పెట్టుకొని ఎన్నికలు, పార్లమెంటు వ్యవస్థలో మతఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. పాకిస్తాన్ యుద్ధం చేయడం హిందు వాదులు మోడీని బలపరిచిన, చివరికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పినంతనే మోడీ యుద్ధం ఆపారన్నారు. 370 ఆర్టికల్ రద్దుపర్చిన నేపథ్యంలో దేశంలో తలెత్తిన విభేదాలను పరిష్కరించలేక యుద్ధం వాతావరణాన్ని ఉరికొల్పడం కుట్ర దాగిందన్నారు. పహల్గాం దేశ పౌరులపై దాడి చేసిన ఉగ్రవాదులను పట్టుకోలేక పోయారని దేశం మొత్తం కోడై కూస్తుందన్నారు. నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో మోకరిల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాక భారతదేశంలో పౌరులుగా ఉన్న మావోయిస్టులను వందలాది మందిని పొట్టన పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు, ఈ దేశ హోం శాఖామంత్రి 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను లేకుండా అంతమందిస్తామని జెడ్ లైన్ పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఈ దేశంలో సమస్యలను తీర్చలేక ఆర్థిక అసమాన తలను పరిష్కరించకుండా భూ పంపిణీ పరిష్కారం కాకుండా, బడా పెట్టుబడిదారీ విధానాన్ని వ్యవస్థను పెంచి పోషిస్తూ వారు చెప్పిన విధంగా నరేంద్ర మోడీ మోకరిల్లుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో 420 హామీలు, ఆర్ గ్యారంటీలు ప్రజలకు ఇచ్చి నేటికీ అమలు చేయకుండా నిధుల కొరత పేరుతో పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా హామీలను అమలు చేయాలని లేకుంటే ప్రభుత్వంపై ప్రజా పోరాటాలు తప్పవని



హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర సంక్షోభంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అక్క తమ్ముడు లేఖ పేరుతో కొత్త నాటకానికి తెర లేపారని, ఆ లెటర్ ముందు పెట్టి కుటుంబ పాలనలో పోగు చేసుకున్న సంపాదన బయటకు రాకుండా నాటకం ఆడుతున్నట్లుగా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష హోదాలో ఉన్న పార్టీలు ప్రజల కోసం పనిచేయాలి తప్ప వ్యక్తిగత విమర్శలతో కుటుంబ తగాదాలతో రాష్ట్ర రాజకీయాలను భ్రష్టు పట్టించవద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఎస్కే సైదా, మండల కమిటీ సభ్యులు, ఏనుగుల వీరాంజనేయులు, ఎస్కే లతీఫ్ బాబు, ఎస్కే మస్తాన్, కాసాని కిషోర్, పి హనీఫ్, రేఖ తిరపయ్య, కన్నబోయిన సైదులు, సంపతి పిచ్చయ్య, మల్లెల వెంకన్న, కేశగాని భద్రయ్య, వీరబోయిన సైదులు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు




## తాత్కాలిక అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**డిసిపి గోల్కొండ బిక్షపతి**

చిట్యాల, మే 26 ప్రభాతవార్త :



కాళేశ్వరం జోన్ 1 పరిధిలో ఉన్న భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల బాలికల, భూపాలపల్లి బాలికల, కాటారం బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల ఆశ్రమ పాఠశాలలో, ములుగు జిల్లా జాకారం బాలుర, ములుగు బాలికల, ఏటూర్ నాగారం బాలుర పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చిట్యాల కళాశాల ప్రిన్సిపాల్, బీసీఓ గోల్కొండ బిక్షపతి తెలిపారు. ఈనెల 28న తెలుగు, హిందీ, ఇంగ్లీష్, హెల్త్ సూపర్వైజర్ నియామకానికి, 29 న మ్యాథ్స్, సైన్స్, సోషల్, లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి 30 న జాకారం బాలుర పాఠశాల కళాశాలలో డెమో క్లాసులు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు, డెమో క్లాసులకు హాజరయ్యే అతిథి అధ్యాపకులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని జిల్లా కోఆర్డినేటర్ గోల్కొండ బిక్షపతి తెలిపారు. అలాగే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించిన బాల, బాలికలకు వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంద ని పేర్కొన్నారు. మధ్యలో చదువు మానేసిన పూర్వ విద్యార్థులు శిక్షణ తరగతులకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

# సిపిఎం పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

మునగాల మే 26 ప్రభాతవార్త: ములకలపల్లి కుమారి సిపిఎం పార్టీకి చేసిన సేవలు మరువలేనివని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి .సైదులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మొలకలపల్లి. కుమారి మృతి చెందడంతో భర్త సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములు పార్టీ నాయకుడిగా ఎదగడం లో కుమారి పాత్ర



మరువలేనిది అన్నారు. పార్టీ నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా తన భర్త ఎన్నికై ప్రజాసేవలో ఉన్నప్పుడు ఆమె ఎంతో ఓపికగా ఉంటూ అన్ని విధాలుగా ఆయనకు సహకరించిందన్నారు. ఇంటికి వచ్చే నాయకులకు, కార్యకర్తలను ఆప్యాయతగా పలకరిస్తూ ఉండేదన్నారు. చనిపోయేంతవరకు పార్టీ సభ్యురాలుగా కొనసాగారని, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘాలకు సహాయ సహకారాలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ జంపాల .స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆరే రామకృష్ణారెడ్డి, సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి నందిగామ. సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యవర్గంలో సంపత్ కుమార్ కు చోటు

చిట్యాల, మే 26 ప్రభాతవార్త:



ఆర్ఎంపి, పి ఎం పి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గంలోకి మండలంలో వల్లగారిగ గ్రామానికి చెందిన మెరుగు సంపత్ కుమార్ ను రాష్ట్ర కార్యవర్గంలో కి తీసుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆర్.ఎం.పి, పీఎంపీల అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తి సంపత్, బాలరాజులు హాజరై మాట్లాడారు. ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మెరుగు సంపత్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తీర్మానం ప్రకటించారు. సమావేశంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాసర్ల దేవేందర్, బూర రాజు, ఉపాధ్యక్షులు దేవేంద్ర చారి, జిల్లా ఉపాధ్యక్షులు బొంపల్లి కిషన్, జిల్లా సహాయ కార్యదర్శి వేమునూరు సదానందం, ఈసీ మెంబర్ కోదారు సుధాకర్, గొల్లపల్లి రవీందర్, పడిదల రాజు, రావుల రమేష్, శ్రీపతి అశోక్, కొలిపాక ప్రభాకర్, వైద్యులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన సంపత్ కుమార్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## ప్రకృతి వ్యవసాయంపై చైతన్య యాత్ర



నడిగూడెం, మే 26, ప్రభాతవార్త: సహజసిద్ధ పద్ధతులతో వ్యవసాయం చేయవచ్చని నడిగూడెం కు చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) తెలిపారు. సోమవారంనారాయణపురం, సిరిపురం, వల్లాపురం, శ్రీరంగాపురం గ్రామాలలో స్వచ్ఛందంగా నిర్వహించిన ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రలో మాట్లాడారు. ఈ సందర్భంగా భూసారం పెరగాలంటే పచ్చిరొట్ట పంటలైన జీలుగ, జనుము, పిల్లి పెసర సాగు చేయాలని, పశువుల ఎరువు వేయాలని, జీవామృతం వాడాలన్నారు. ఎలాంటి పెట్టుబడి లేకుండా సాగు చేయవచ్చన్నారు. ప్రతి రైతు వచ్చే సీజన్ నుండి ఒక అర ఎకరం లేదా ఒక పెద్ద మడిలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొని గోపయ్యను అభినందించారు.

## అనాథాశ్రమంలో మజ్జిగ పంపిణీ

మునగాల మే 26 ప్రభాతవార్త



ముకుందాపురం అనాధాశ్రమంలో తాడ్వాయి చెందినమాతంగి .అంబేద్కర్ పెద్ద కూతురు సహస్ర పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. అంబేద్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంతోషకర వేడుకలను అనాధల మధ్య జరుపుకున్నట్ల యితే వారికి ఒకరోజు భోజనం పండ్లు మజ్జిగ జ్యూస్ పంపిణి చేపట్టినట్లం యితే వారికి కూడా కడుపు నింపిన వారు అవుతారన్నారు. ఈ కార్యక్రమ ంలో ఓ.ఓ.బాబు జిల్లేపల్లి గోపి నిర్వాహకురాలు నాగిరెడ్డి. విజయమ్మ ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చదువుల్లో మార్పులు రావాలి

.కోదాడ, మే 26, ప్రభాతవార్త:




తెలంగాణ చదువుల్లో మార్పులు రావాలని తెలంగాణ పౌర స్పందన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు,తాజా మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో విద్యా వైద్యం ప్రభుత్వ బాధ్యత అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రచార జాత కోదాడకు చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల విద్య తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. ప్రభుత్వం సమూలమైన మార్పులతో తగు చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వ బడులు నిలబడతాయన్నారు. ప్రభుత్వ బడులు నిలబడాలంటే చదువుల్లో అంతరాలు పోవాలని, ఉన్నోడి పిల్లలైనా లేనోడి పిల్లలైనా ఒకే బడిలో చదవాలన్నారు. అంతరాలు లేని చదువుకై అందరూ మాట్లాడాలని పిలుపునిచ్చారు. పౌర స్పందన వేదిక ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు కృషి చేస్తుందని అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రచార జాత ద్వారా ప్రజలకు చైతన్యం కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు ఇందులో భాగంగా నల్గొండ నుండి బయలు దేరిన యాత్ర నకిరేకల్, సూర్యాపేట కోదాడ డివిజన్లకు చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ఏ మంగ జిల్లా అధ్యక్షులు ఆర్ ధనమూర్తి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుర్ర పుల్లా రెడ్డి, కోదాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బుర్ర సుధారాణి , జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటరమణ, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు , ఎన్ నాగేశ్వరరావు, పాండు రంగ చారి, జిల్లా టీఎస్ యుటిఎఫ్ డివిజన్ బాధ్యులు ఆంజనేయులు బాబు వెంకటేశ్వర్ రెడ్డి బచ్చయ్య మోతిలాల్ ఖాజామియా మైసయ్య సైదిరెడ్డి ,నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చర్చిలో అగ్నిప్రమాదం

చిట్యాల, మే 26 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సి ఎస్ ఐ చర్చిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించింది. 11 కెవి విద్యుత్ వైర్లు తెగిపడి చర్చిలోకి విద్యుత్తు సరఫరా అయ్యే సాధారణ వైరులపై పడడంతో షార్ట్ సర్క్యూట్ సంభవించినట్లు చర్చి పాస్టర్ తెలిపారు. అనారోగ్య కారణం వల్ల ఆసుపత్రికి వెళ్లినట్లు చెప్పారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి, ఫ్రిడ్జ్, ఫర్నిచర్, విలువైన సామాన్ లు పూర్తిగా దగ్ధమైనట్లు పాస్టర్ తెలిపారు. ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

# మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్ టౌన్,మే26,ప్రభాతవార్త:* మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటిలోని మూడుకోట్ల సెంటర్, ముత్యాలమ్మ గుడిసెంటర్, కురవి ఫ్లైఓవర్ జంక్షన్ల సుందరీకరణకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా వివేకానంద జంక్షన్ల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ



మహబూబాబాద్ పట్టణ అభివృద్ధికి సుమారు కోటి పది లక్షల రూపాయలతో పట్టణ ప్రగతి మున్సిపల్ నిధుల కింద మంజూరు చేయించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. మానుకోట పట్టణాన్ని సుందరీకరణ చేసే దిశగా కృషిచేస్తున్నామన్నారు. అదేవిధంగా అండర్ డ్రైనేజి పనులు, ఓఆర్ఆర్, బైపాస్‌రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయన్నారు. కాంగ్రెస్ నాయకులు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## యువత కమ్యూనిస్టు ఉద్యమంలోకి రావాలి

**-సిపిఐ(ఎం)రాష్ట్ర నాయకులు బిరెడ్డి సాంబశివ**

*మరిపెడ,మే26,ప్రభాతవార్త:*




దేశంలో పాలకులు మత చాందసవాదం, రాజకీయాలు కొనసాగుతున్న సందర్భంలో ఈ సంక్షిష్టమైన రాజకీయ పరిస్థితులను ఎదిరించడానికి యువతియువకులు రాజకీయాల్లోకి రావాలని సిపిఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు బిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలోని కనకదుర్గ ఫంక్షన్‌హాల్లో జరుగుతున్న రాజకీయ తరగతుల్లో భాగంగా సోమవారం రెండవ రోజు జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్‌తో కలసి భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, గత పోరాటాల అనుభవాలు అనే అంశంపై బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు అభివృద్ధి కోసం పోటీపడుతుండగా మనదేశంలో కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో ప్రజలను విడదీసి పబ్బం గడుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయి యువత ఉగ్రవాదుల వైపు అడుగులు వేస్తున్నా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఆకలి, దరిద్రం, పేదరికం, అంటరానితనం, అసమానతలు ఎదుర్కొంటున్న యువత గత్యంతరం లేని పరిస్థితులలో చెడుదోవ పడుతున్న పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం కొంతమేరకు ఉద్యోగాల భర్తీ చేసినా బయ్యారం లాంటి ఉక్కు కార్మాగారాన్ని నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. రానున్న కాలంలో కమ్యూనిస్టు ఉద్యమాలను పెద్దఎత్తున ఉధృతం చేస్తామన్నారు. అలువాల వీరయ్య, గునిగంటి రాజన్న, సూర్నపు సోమయ్య, కుంట ఉపేందర్, కందునూరి శ్రీనివాస్, కవిత, సత్యవతి, మధుసూదన్, రాజన్న, వీరన్న, లచ్చయ్య, రాజశేఖర్, ఉప్పలయ్య, రమేష్, మమత తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంక్‌బండ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

*బయ్యారం,మే26,ప్రభాతవార్త:*



ఋతుపవనాల ప్రభావం వల్ల వర్షాలు ఈ యెడాది త్వరగా వచ్చే అవకాశం ఉన్నందున ట్యాంక్‌బండ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం బయ్యారం మండలంలోని గంధంపల్లి-కొత్తపేట పంచాయతీ పరిధిలోని ట్యాంక్‌బండ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్‌కు ఇచ్చిన మాట మేరకు ఊరకుంట చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చడానికి ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ట్యాంక్‌బండ్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. సకాలంలో పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, సొసైటి డైరెక్టర్ సీతారాంరెడ్డి, మాజీ వార్డు మెంబర్ చల్లా సురేష్, పుల్లూరి బాలరాజు, భూక్య సతీష్, నిమ్మగడ్డ శివ, అన్నపూర్ణ, దారం రఘుపతి, భగవాన్, పసుపులేని సతీష్, అంకర్ల రాంబాబు, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట రైల్వే స్టేషన్‌లో పలు రైళ్లకు హాల్టింగ్ కల్పించాలి

**-బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్యాంసుందర్‌శర్మ**

*మహబూబాబాద్ టౌన్,మే26,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో పలు రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ క్యాచ్యువల్ శ్యాంసుందర్‌శర్మ కోరారు. సోమవారం మానుకోటలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనులను పరిశీలించడానికి వచ్చిన సౌత్‌సెంట్రల్ రైల్వే ట్రాక్ మెయింటనర్‌ను కలసి సంబందిత వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ ప్రాంతం నుండి అనేకమంది వ్యాపార వాణిజ్యాల కోసం వివిధ రాష్ట్రాలకు ఎక్కువగా వెళ్తుంటారని అలాంటి పరిస్థితుల్లో మహబూబాబాద్ రైల్వేస్టేషన్ నుండి వెళ్లాలంటే సరైన రైలు సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారు. మహబూబాబాద్ రైల్వేస్టేషన్ మీదుగా వెళ్లే జైపూర్ ఎక్స్‌ప్రెస్, ఏపి ఎక్స్‌ప్రెస్, వందేభారత్ ఎక్స్‌ప్రెస్, ఎల్‌టిటి ఎక్స్‌ప్రెస్, కొయంబత్తూరు ఎక్స్‌ప్రెస్, బికాని ఎక్స్‌ప్రెస్ లాంటి పలు రైళ్లకు మహబూబాబాద్ స్టేషన్‌లో హాల్టింగ్ ఇవ్వాలని కోరారు. ఆయన వెంట బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోసంగి మురళి ఉన్నారు.

## ఏజెన్సీప్రజలతో మమేకమైన మడెపూర్ణిమ,,,!!

**మండలంలో పర్యటించిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు,**

**కాటాపురం ఏరియలో శుభ కార్యాలకు హజరు**

**తండ్రి ఎట్టివెంకటనర్సయ్య అడుగు జాడల్లో కూతురు**

*తాడ్వాయి ప్రభాతవార్త( మే 26)*

ఏజెన్సీప్రజలతో కాంగ్రేసు సీనియర్ నాయకురాలు మడెపూర్ణిమ బాగోగులు తెల్సుకున్నారు. మండలంలోని పలుగ్రామాలలో పర్యటించారు. శుభకార్యాలకు హజరయ్యారు కాంగ్రేసు సీనియర్ నాయకురాలు మడేపూర్ణిమ బంధువులు కార్యకర్తలు నాయకులను కలుసుకుని మాట్లాడారు పాడిపంటులు కుటుంబాల యేగక్షేమాలు అడిగి తెల్సు కున్నారు. మండలంలోని భూపతిపురానికి చెందిన ఎట్టివెంకనర్సయ్య కూతురుగా తాను తనతండ్రి మాజిసర్పంచు గాయనిచేసిన మమకారం ప్రజల్లో ఉందన్నారు 20 ఏండ్లగా సర్పంచుగా ఏకదాటిగా పనిచేసి కాంగ్రేసు పార్టిలో మంచిపేరు ఉందన్నారు అన్నిగ్రామాల ప్రజలతో నోట్లోనాలుక వలెమెదిలేదన్నారు. పలుగ్రామాలలో ఆదివాసీలను కలుసుకుని మాట్లాడారు ఎట్టివెంకటనర్సయ్య కు ఏవిదంగా ఆదరించేదో కూతురు మడేపూర్ణిమ బిక్షయతిలను తప్పకుండా ఆదరిస్తామని తెలిపినట్లు చెప్పారు అన్నివర్గాల ప్రజల ఆదరణను తాము మరచిపోలేమని పూర్ణిమ సంతోషం వ్యక్తంచేశారు. తండ్రిబాటలో నడుస్తూ కాంగ్రేసు పార్టీని బలోపితం చేసెందుకు కృషిచేస్తు పాటుపడతామని తెలిపారు ఈకకర్యక్రమంలో మాజిసర్పంచు ఎట్టిసమ్మక్కసూర్య, చిన్న, తదితరులు పంబాపురం, భూపతిపురం, జెగ్గారం, తాడ్వాయి గ్రామాలప్రజలు బందువులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

## రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

**-ఏడిఏ శ్రీనివాసరావు**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మే26,ప్రభాతవార్త:*



వర్షాకాల సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని ఏడిఏ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక రైతువేధికలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు అంటగడితే శాఖపరమైన చర్యలు ఉంటాయన్నారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్, స్టాక్‌బోర్డులు ప్రతి రోజు అప్‌డేట్ చేయాలన్నారు. రైతులకు విక్రయించిన వాటికి రషీదులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రాజేశ్వర్, రూరల్ ఎస్సై దీపిక, మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి, ఏఈవో సాయిప్రకాష్, డీలర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ వేమిశెట్టి సోమయ్య, విత్తన,ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సత్యవతిరాథోడ్‌ను పరామర్శించిన కేటీఆర్

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



రాష్ట్ర మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ సికింద్రబాద్‌లోని యశోద ఆసుపత్రిలో మోకాలి శస్త్ర చికిత్స చేయించుకోగా సోమవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌లు పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించేలా వైద్యులకు సూచించారు. త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని కేటీఆర్ ఆకాంక్షించారు. ఆయ వెంట నాయకులు ఉన్నారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా బాలకృష్ణ

*మరిపెడ,మే26,ప్రభాతవార్త:*



మున్సిపాలిటి కేంద్రంలో జరిగిన సిపిఐ ఐదవ మహాసభలో సోమవారం మండలంలోని నీలికుర్తి గ్రామానికి చెందిన మారగాని బాలకృష్ణను సిపిఐ మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మారగాని బాలకృష్ణ ఉన్నత విద్యావంతుడైన మొదటి నుండి వామపక్ష విద్యార్థి సంఘ నాయకునిగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేసిన బాలకృష్ణ సేవలను గుర్తించి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రజా సమస్యలపై కార్మిక, శ్రామిక బడుగు బలహీన వర్గాల, అణగారిన వర్గాల, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ సూచించిన విధంగా నిరంతర పోరాటాలు కొనసాగిస్తానని అన్నారు. సిపిఐ పార్టీ బలోపేతానికి నా వంతు కృషిచేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్, సిపిఐ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వైకుంఠధామం మోక్షం ఎప్పుడో...

**-ఆఖరి మజిలీ కి నిధులు లేక తిప్పలు... -ఆలేరు మున్సిపాలిటీలో అంతిమ సంస్కారానికి ఇక్కట్లు.**

*ఆలేరు మే 26 ప్రభాతవా ర్త*

ఆలేరు నియోజకవర్గ కేంద్రం లో ఆలేరు మున్సి పాలిటీలో అంతిమ సంస్కారానికి ఇక్కట్లు తప్పట్లేదు, ఇదిలా ఉండగా గత ప్రభుత్వంలో టి యు ఎఫ్ ఐ డి సి కోటి రూపాయల నిధులతో అంతిమ సంస్కారానికి వేచించారు, కానీ నేటి వరకు అసంపూర్తిగానే నిర్మాణ పనులు నిలిచిపోయాయి, దీంతో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలను చేసే అందుకు



బంధువులు నానా ఇబ్బంది పడుతున్నారు. మున్సి పాలిటీలో 12 వార్డులు ఉండగా, సుమారు 5530 నివాస గృహాలు, 22,725 మంది జనాభా ఉన్నారు. గత ప్రభుత్వం స్పెషల్ పండుతో ఆధునిక అంగులతో వైకుంఠధామం నిర్మించేందుకు స్పెషల్ ఫండ్ కింద కోటి



రూపాయలు నిధులు మంజూరు చేసింది. దీంతో ఏడాదిన్నర క్రితం నిర్మాణ పనులు చేపట్టారు. అయితే చేసిన పనులు సకాలంలో బిల్లులు రాకపోవడంతో సదరు కాంట్రాక్టర్ అర్ధాంతంగా పనులు నిలిపివేశారు. నిర్మాణ పనులు మొదలుపెట్టి, పనులు పూర్తి కాకపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ నీరు, నిలువ నీడ లేక, కరెంటు, తదితర కనీస సౌకర్యాలు లేకపోవడంతో, ఎవరైనా చనిపోతే దాన సంస్కారాలు చేయడానికి వారి బంధువులు స్నానాలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మనిషి చనిపోతే చివరి మజిలీకి అనేక తిప్పలు పడుతున్నారు. 50 శాతం పనులు పూర్తి....ఆలేరు మున్సి పాలిటీ కేంద్రం లో చేపట్టిన వైకుంఠధామం నిర్మాణ పనులు కేవలం 50!! పూర్తయ్యాయని,కానీ, వెయిటింగ్ హాల్, పూజా మండపం, 8 టాయిలెట్లు, కట్టెలు భద్రపరిచే గది, ఆఫీసు రూము, ప్రహరీ, ఫుట్ పాత్, గ్రీనరీ, లైట్లు, ప్రాణాలు చేయడానికి నీటి సౌకర్యం, నల్లాలు ఏర్పాటు చేయాలి కానీ, బర్నింగ్ ప్లాట్ పామ్, భద్రపరిచే గది, వెయిటింగ్



హాల్, టాయిలెట్లు, పూర్తి అయ్యాయని, ఏడాదిన్నర కాలం నిర్మాణ పనులు ని లి చి పో వ డ ం తో వైకుంఠధామం పరిసర ప్రాంతాల్లో కంపచెట్లతో నిండిపోయాయి. అధ్వానంగా మారింది ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, స్పందించి వెంటనే వైకుంఠధామ పనులు పూర్తి చేయాలని స్థానికులు బలంగా కోరుకుంటున్నారు. ఆలేరు మున్సి పాలిటీలో నిధులు లేక అసంపూర్తిగా మిగిలిపోయింది. కమిషనర్ బి శ్రీనివాస్ తెలిపారు..

**అసంపూర్తి వైకుంఠధామాన్ని పూర్తిచేయాలి**
**యాట సతీష్..... స్థానికుడు**



ఆలేరు వ ు ని ్స ప ల్ కేంద్రంలో అసంప ూర్తిగా ఉన్న వైకుంఠ ధామం ను పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతు న్నామని, అధికారు లు స్పందించి అసంపూర్తిగా ఉన్న వైకుంఠధామాన్ని పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

## ప్రీ ప్రైమరీ తరగతులకు 5 వేల కోట్ల ప్రత్యేక గ్రాంటు మంజూరు చేయాలి

**మాజీ ఎమ్మెల్సీ నర్సి రెడ్డి**

*నేరేడుచర్ల, మే 26, ప్రభాతవార్త :*

ప్రభుత్వము ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ కోసం 5000 కోట్ల ప్రత్యేక గ్రాంటు మంజూరు చేయాలని పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి డిమాండ్ చేశారు, ఆయన సోమవారం సాయంత్రం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం చేపట్టిన పౌరస్ స్పందన ప్రచార జాత నేరేడుచర్లకు చేరిన సందర్భంగా మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రవేశపెట్టే బడ్జెట్ లో విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ 10 శాతం నిధులు కేటాయించాలని, తెలంగాణ మధ్యలో మార్పులు రావాలని, ధనవంతుడు నిరుపేద పిల్లలందరూ ఒకే బడిలో, కళాశాలలో, యూనివర్సిటీలో చదువుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ పౌర సదన వేదిక పని చేస్తుందన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలు చేస్తున్న ప్రచారలతో విద్యార్థులు తల్లిదండ్రులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని తెలిపారు. మద్య తరగతి కుటుంబాలు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించలేక ప్రైవేటు పాఠశాలలో



చేర్పించి అప్పులు పాలవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రిటైర్డ్ ఐఎస్ అధికారి ఆకునూరి మురళి చైర్మన్ గా మరో ముగ్గురు సభ్యులను నియమిస్తూ తెలంగాణ విద్య కమీషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఆ కమీషన్ 2023 ఫిబ్రవరి 2025లో పాఠశాలలో తీసుకురావాల్సి న మార్పులు గురించి 21 పేజీల రిపోర్టును ప్రభుత్వానికి అందజేసిందన్నారు. కాని ఇంత వరకు ఆ నిబంధనలు అమలు కాలేదన్నారు. బడి ఈడు పిల్లల సంఖ్య ఆధారంగా గ్రామీణ ప్రాంతంలో పాఠశాలన్ని రీ ఆర్గనైజింగ్ చేయాలని, విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. పట్టణాలు వేగంగా పెరుగుతున్నందున దానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాల సంఖ్య కూడా పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 6300 పాఠశాలలో కేవలం 20 మంది లోపు విద్యార్థులు ఉన్నారని తెలిపారు. 2004 నుండి ఎయిడెడ్ విద్యాసంస్థలలో ఉపాధ్యాయ నియామకాలపై ప్రభుత్వం నిషేదం విధించటం వలన కొన్ని పాఠశాలలు మూతపడ్డాయి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు ఏర్పాటు చేయాలని, ధార్మిక సంస్థలు ఏర్పాటు చేసిన ఎయిడెడ్ పాఠశాలల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోని ప్రభుత్వ పాఠశాలలుగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని, ఉన్నోడి పిల్లలైనా, లేనోడి పిల్లలైనా ఒకే బడిలో చదువుకునే మార్పు రావాలన్నారు. కార్యక్రమంలో తెలగాణ పౌర స్పంధన వేదిక జిల్లా, నియోజకవర్గ అధ్యక్షులు దనమూర్తి, గూండాబిక్షపతి, పారేపల్లి సత్యనారాయణ రావు, నాయకులు సుంకరి క్రాంతికుమార్, అనీల్ కుమార్, మంగ, సాంబయ్య, మర్రి నాగేశ్వరరావు, జిలకర రామస్వామి, అక్కయ్యబాబు, శ్రీనయ్య, చల్లా వెంకటేశ్వరరావు,రవీందర్ రెడ్డి నర్సింహారావు, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలో పేతం చేయాలి

*హుజూర్ నగర్ టౌన్, ,ప్రభాత వార్త :*

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మౌలిక సమస్య లను పరిష్కరించి వాటిని బలోపేతం చేయాలని పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు అలుగుబెల్లి నర్సి రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరుతూ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ప్రచార జాత కార్యక్రమం సోమవారం హుజూర్ నగర్ పట్టణానికి విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాబోధన విషయంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. బడి ఈడు పిల్లల సంఖ్య ఆధారంగా ప్రభుత్వ పాఠ శాలలో పెంచాలని కోరారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం ఉచిత బస్సు సౌకర్యం వారికి కల్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోనే ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహించాలని కోరారు. విద్యార్థుల సంఖ్యకు ఆధారంగా ఉపాధ్యాయులు ఉండాలని, ప్రతి పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యకు 10 శాతం నిధులు



కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల ల ను బలోపేతం చేసే విషయంలో మేధావులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో పౌర స్పంద న వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షు లు కే ఏ మంగా, నాగమణి, ఆర్ ధన మూర్తి, వెంకట్ రెడ్డి, పల్లే వెంకటరెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి




*కోదాడ, మే 26, ప్రభాతవార్త:*

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోదాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్,బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు లామ్ దేవరాజ్ లు అన్నారు. స్థానిక సీసీ రెడ్డి పాఠశాలలో కోదాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగాల్లో క్రీడ కోటాలో అవకాశాలు పొందవచ్చున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన పోటీలలో ప్రథమ స్థానంలో నల్గొండ జట్టు, ద్వితీయ స్థానంలో కోదాడ జట్టు, తృతీయ స్థానంలో హుజూర్నగర్ జట్టులు నిలిచాయి. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు మేమెంటోలతోపాటు మెడల్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో దాత కందుల చంద్రశేఖర్, ఫాదర్ తుమ్మ జోసెఫ్ రెడ్డి, బొలిశెట్టి రాము, ఎబినేజర్, వినయ్ భాస్కర్, హేమంత్ సాయి, అర్జున్, గోపి, రామన్న, బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## అమృత్ 2.0 పథకంలో మూడు వాటర్ ట్యాంక్ ల నిర్మాణం

**11 కోట్లతో 12 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకులు నిర్మాణం**

*నేరేడుచర్ల మే 26 ప్రభాత వార్త:*



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 పథకం ద్వారా మూడు వాటర్ ట్యాంకుల నిర్మాణాలను చేపట్టారు, కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి 11 కోట్ల రూపాయలు మంజూరు కాగా 12 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన మూడు వాటర్ ట్యాంకుల నిర్మాణానికి గత సంవత్సరం నవంబర్ నెలలో శంకుస్థాపన చేయగా నిర్మాణపు పనులు చేపట్టారు, స్థానిక టౌన్ హాల్ సమీపంలోని వెంచర్ లో 3 లక్షల లీటర్లు, పద్మావతి నగర్ లో 6 లక్షల లీటర్లు, ఎస్ కె ఎస్ ఫంక్షన్ హాల్ సమీపంలోని వెంచర్ లో 3 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకుల నిర్మాణాపు పనులు కొనసాగుతున్నాయి, టౌన్ హాల్ సమీపంలోని నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు పిల్లర్లు పూర్తయ్యాయి, పద్మావతి నగర్ లో ప్రస్తుతం నిర్మాణానికి కావలసిన పునాదులు తీసి బేస్మెంట్ పనులు చేస్తున్నారు, ఈ ప్రాంతంలో భూమి మెత్తగా ఉన్నందున గుత్తేదారు నీటిని పూర్తిస్థాయిలో తొలగించకుండా బురదమయంగా ఉన్న భూమిలో బేస్మెంట్ నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తున్నారని పునాది నిర్మాణం పటిష్టంగా లేకపోతే అతిపెద్ద ట్యాంకు నిర్మాణం వలన ఇబ్బందులు కలిగే పరిస్థితి ఏర్పడుతుందని నాణ్య త ప్రమాణాలు పాటించే విధంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు, ఈ విషయమై మున్సిపల్ ఏఈ స్వాతిని సంప్రదించగా వాటర్ ట్యాంకుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారని, ప్రస్తుతం జరుగుతున్న పనులు నిర్మాణానికి అనుకూలంగా నిర్మిస్తున్నారని, ఎప్పటికప్పుడు పనులపై పర్యవేక్షిస్తున్నామన్నారు

## జీలుగు విత్తనాలతో అధిక దిగుబడి

*చిన్నగూడూరు,మే26,ప్రభాతవార్త:*



వరిసాగు చేసే నెలలో జీలుగు విత్తనాలు చల్లడం వలన భూమిలో సారం పెరిగి అధిక దిగుబడి వస్తుందని మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం చిన్నగూడూరు మండలకేంద్రంలోని ఆగ్రోస్ సెంటర్‌లో రైతులకు జీలుగు విత్తనాల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్టను ప్రతి ఒక్కరు తమ పొలంలో వరిసాగు కంటే ముందు వేసుకోవాలన్నారు. సహాజసిద్దమైన నత్రజని స్థాపన జరిగి రైతుకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

## గాన కోకిల బెల్లి లలితక్క కు ఘనంగా వర్ధంతి

*కొత్తగూడ మే 26 ప్రభాత వార్త*

మండల కేంద్రంలో బెల్లీ లలితక్క 26వ వర్ధంతి పురస్కరించుకొని యాదవ మండల సంఘం నాయకులు ననుబోతుల లింగన్న యాదవ్, వల్లపు రమేష్ లు సోమవారం ఘనంగా ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం యాదవ సంఘం మండల అధ్యక్షుడు లింగన్న మాట్లాడుతూ పాటనే జీవితంగా మలుచుకొని చివరి శ్వాస వరకు తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క అని అన్నారు.1972 ఏప్రిల్ 29న భువనగిరిలో నిరుపేద కుటుంబంలో జన్మించింది. చదువులేని ఆమె పొట్టకూటి కోసం స్థానిక కాటన్ స్పిన్నింగ్ మిల్లులో కార్మికురాలిగా చేరింది. ఈ క్రమంలోనే సీఐటీయూలో సభ్యత్వం తీసుకొని కార్మిక హక్కుల సాధన కోసం పోరాడిందన్నారు.అనంతరం భువనగిరి సాహిత్య మిత్ర మండలి లో చేరి ప్రజా సమస్యల పరిష్కారానికి పాటను తన అస్త్రంగా మార్చుకుందన్నారు.తాగబోతే నీళ్ల లేవూ తుమ్మెదాలో... తడి గొంతూలారిపాయే తుమ్మెదాలో..అంటూ ఫ్లోరైడ్ నీటి సమస్యలపై గళమెత్తింది.1996లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఐక్య వేదిక ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో 1997 మార్చి 8న భువనగిరిలో జరిగిన (దగాపడ్డ తెలంగాణ)సభలో బెల్లి లలితక్క కీలక భూమిక పోషించిందన్నారు.ఆ తర్వాత 1997 ఆగస్టు 11న బహుజన నేత మారోజు వీరన్న సూర్యాపేటలో నిర్వహించిన ఖితెలంగాణ మహాసభఖితో పాటు 1997 డిసెంబర్ 28న వరంగల్లో జరిగిన బహిరంగ సభలో లలితక్క తన గానంతో గర్జన చేసింది. పీపుల్స్ వార్ సానుభూతిపరుల ఖితెలంగాణ జనసభఖి అనుబంధ విభాగమైన ఖితెలంగాణ కళా సమితిఖి కన్వీనర్గా ఊరూరా తిరిగి ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకత వివరించిందన్నారు.తెలంగాణ రాష్ట్ర డిమాండ్ ఉధృతం అవుతుండటం ఆనాటి సమైక్య పాలకులు జీర్ణించుకోలేకపోయారు. అప్పటికే ప్రజా గాయకుడు గద్దర్ పై కాల్పులు జరిపి, బహుజన నేత మారోజు వీరన్నను పొట్టన పెట్టుకున్నారు. ఈ తరుణంలో 1999 మే 26న ఇంటి నుండి వెళ్ళిన లలిత తిరిగిరాలేదు. 1999 మే 29న దర్గాబావిలో శరీర భాగాలు ఉన్నాయన్న వార్తతో భువనగిరి ఉలిక్కి పడింది. పదమూడు రోజులు గాలించగా పలు బావులు, చెరువుల్లో 17 లభ్యమయ్యాయి. ముక్కలైన లలితక్క శరీర భాగాలను 1999 జూన్ 11న జరిగిన అంత్యక్రియలకు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. నాటి పాలకులే... మాజీ నక్సలైట్ను ఆయుధంగా మార్చుకొని లలితక్క ను పాశవికంగా హత్య చేయించారని ప్రజా సంఘాలు నిరసించాయి. ఆరు దశాబ్దాల ఆకాంక్షకై 17 ముక్కలైన లలితక్క అమరత్వానికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనూ కనీస గౌరవం దక్కలేదు. అన్నారు ఆమె ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘ నాయకులలో పాటు నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోల్లు రమేష్ యాదవ్ బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు యాదవ్, గంగారం జీ ఎం పీ ఎస్ అధ్యక్షులు జున్ను అశోక్ యాదవ్ యాదవ సంఘం నాయకులు లెంకల పల్లి శ్రీను యాదవ్,కోశాదికారి రమేష్, సిరబోయిన వీరన్న యాదవ్, తుపాకుల పరుశు రాము యాదవ్, చేవ్వ కొమురయ్య యాదవ్, సంగీ సంపత్ యాదవ్,దుద్మెట్ల లింగన్న యాదవ్, బండి గణేష్ యాదవ్ , సంగి శివ యాదవ్, బోల్ల అనిల్ యాదవ్ ల తో పాటు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.






## సబ్సిడీపై జీలుగ విత్తనాలు

*గూడూరు, మే 26, ప్రభాతవార్త*

మండలంలో రాయితీపై జీలుగ విత్తనాలు అందుబాటులోకి తేవడం జరిగిందని మండల వ్యవసాయాధికారి అబ్దుల్మాలిక్ తెలిపారు. గూడూరు, గాజులగట్టు గ్రామాలలోని ఆగ్రో సేవా కేంద్రాలతో పాటు స్థానిక పిఎసిఎస్ కౌంటర్ ద్వారా కూడా ఈ జీలుగ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిపారు. 30 కేజీల బస్తా రూ.2137లకు పొందవచ్చని, ఒక బస్తా విత్తనాలు రెండున్నర ఎకరాలకు సరిపోతాయన్నారు. అవసరమున్న రైతులు తమ ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్‌బుక్ జిరాక్సులతో ఆయా గ్రామాల ఎఇఓలను సంప్రదించాలని వ్యవసాయాధికారి తెలిపారు.

## పచ్చిరొట్ట విత్తనాల పంపిణి ప్రారంభం

*కేసముద్రం, మే 26, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్‌సేవా కేంద్రంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణి కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట



సంజీవరెడ్డి సోమవారం ప్రారంభించారు. రైతులకు ప్రభుత్వం ద్వారా 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కేసముద్రం, ధనసరి పిఎసిఎస్‌ల వైస్‌చైర్మన్‌లు అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, వ్యవసాయాధికారి బి వెంకటేశ్వర్లు, ఆగ్రోస్ నిర్వాహకులు వెంకట్‌రెడ్డి, రాజు, ఎఇఓలు రాజేందర్, రవివర్మ, సాయిచరణ్, లావణ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ అనుమతులు లేకుండా పుట్టగొడుగులా పుట్టుకొస్తూన్న కిడ్స్ ప్లే స్కూల్స్ ను మూసివేయాలి

**ఎల్తూరు సాయికుమార్‌స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు**

*మే 26, ప్రభాతవార్త, సుబేదారి :*

హనుమకొండ నగరంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కిడ్స్ ప్లే స్కూల్స్ ను వెంటనే మూసివేయాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ అన్నారు. ఈ విషయమై సోమవారం హనుమకొండ జిల్లా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ వై వి గణేష్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరంస్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ హనుమకొండ నగరం లో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా వీధికి ఒక కిడ్స్ ప్లే స్కూల్స్ ను నడిపిస్తున్నా పట్టించుకోని హనుమకొండ జిల్లా ఎంఈఓ మరియు అదేవిధంగా డీఈఓ. ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ప్లే కిడ్స్ స్కూల్స్ నడిపిస్తున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. అదేవిధంగా విద్యార్థులను మరియు తల్లిదండ్రులను మోసం చేస్తూ ఎల్కేజీ, యూకేజీ, నర్సరీ లకే లక్షల ఫీజు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలు. విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేకుండా నడిపిస్తూ వారికి ఉండవలసిన ప్రాంతంలో ఉండకుండా ఫస్ట్ ఫ్లోర్ మరియు సెకండ్ ఫ్లోర్ లో క్లాసులు చెప్తూ వారికి ఎటువంటి ఫైర్ సేఫ్టీ లేకుండానే ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు నడిపిస్తున్నారు. ప్రమాదవశాత్తు విద్యార్థులకు జరగరానిది ఏదైనా జరిగి ఉంటే ఎవరు బాధ్యులు అని ఈ సందర్భంగా మేము అడుగుతున్నాం. కాబట్టి దయతలిచి స్థానిక హనుమకొండ జిల్లా ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ తక్షణమే స్పందించి ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేట్ కిడ్స్ ప్లే స్కూల్స్ ను తక్షణమే మూసివేయాలని ఈ సందర్భంగా మనవి చేయడం జరుగుతుంది. అదేవిధంగా హనుమకొండ జిల్లా డిఇఓ మరియు ఎం ఈ ఓ లకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించకుండా కాలయాపన చేయడం జరుగుతుంది. కాబట్టి ఈ చిన్నారి పిల్లలకు తగిన న్యాయం చేయాలని హనుమకొండ జిల్లా ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ నాయకులు చెట్టుపల్లి శివకుమార్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయుల చివరి విడత శిక్షణా వేదిక గ్రీన్ వుడ్ పాఠశాల (ఎర్రగట్టుగుట్ట)కు మార్పు

*ప్రభాత వార్త (విద్యా విభాగం) హనుమకొండ మే 26:*

హనుమకొండ జిల్లాలో ఈనెల 27.05.2025 నుండి 31.05.2025 వరకు జరుగు ఉన్నత పాఠశాలలకు చెందిన తెలుగు, హిందీ, భౌతిక శాస్త్రము, జీవశాస్త్రము ఉపాధ్యాయులతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఉర్దూ మీడియం కు చెందిన భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం ఉపాధ్యాయులకు శిక్షణను గ్రీన్ వుడ్ పాఠశాల ఎర్రగట్టుగుట్ట, (కిట్స్ కాలేజీ దగ్గర)హాసన్ పర్తి మండలంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి. వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటగా ఈ శిక్షణకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పెద్ద పెండ్యాల వద్ద శిక్షణ శిబిరం గుర్తించడం జరిగిందని , అయితే అనివార్య కారణాల వలన శిక్షణావేదికను గ్రీన్ వుడ్ పాఠశాలకు మార్చడం జరిగిందని,శిక్షణకు వచ్చే ఉపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించి హాసన్ పర్తి మండలంలోని ఎర్రగట్టు గుట్ట వద్దగల గ్రీన్ వుడ్ పాఠశాలలో హాజరు కావాలని కోరారు.

## బీరన్న కామరాతి మహోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే ధర్మారావు.

*హసన్ పర్తి, మే 26, ప్రభాతవార్త.*

నగరంలో 66వ డివిజన్ హసన్ పర్తి లో నిర్వహిస్తున్న బీరన్న కామ రాతి కళ్యాణ మహోత్సవంలో భాగంగా నాల్గవ రోజు కురుమగొల్ల లగ్న బోనాలు కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు పాల్గొన్నారు. అనంతరం శ్రీ బీరన్న దేవాలయాన్ని సందర్శించి వారి ఆశీస్సులు పొందారు 66వ డివిజన్ కార్పొరేటర్



గురుమూర్తి శివకు మార్ ,రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, మారం తిరుపతి, రైల్వే బోర్డు మెంబర్ దాసరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి కోయడ రాజు, కార్యదర్శి దాది మధుసూదన్,సీనియర్ నాయకులు చేకిలం రాజేశ్వరరావు, దాడి రాజు, వేల్పుల మహేందర్, మారం కుమార్, మారం రాజేష్, శీలం బిక్షపతి, మారం శ్రీకాంత్, ప్రశాంత్,యాదవ,కురుమ సభ్యులు గ్రామ ప్రజలు, భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పుష్కరాల విజయవంతంలో

# భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అభినందన

**పుష్కరాలకు ప్రాతినిధ్యం వహించడం**

**చాలా సంతోషంగా ఉంది**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ**

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

కాళేశ్వరం, మే 26, ప్రభాతవార్త





సరస్వతి పుష్కరాలను ఛాలెంజ్ గా తీసుకుని నిర్వహించామని విజయవంతంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ అభినందించారు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం సాయంత్రం సరస్వతి ఘాట్ వద్ద రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 12 రోజుల నుండి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాత్రదారులయ్యారని జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. భగవంతుడు పుష్కరాలను నిర్వహించే అవకాశం కల్పించాడని 40 కోట్ల రూపాయలతో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పుష్కరాలకు ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 15 నుండి 26 వరకు జరిగిన పుష్కరాలకు ఈ ప్రాంత ప్రజలు ఆశీస్సులు అందించారని అభినందించారు. ఎన్నికల నిబంధనలు వల్ల పనులు చేపట్టేందుకు కొద్దిగా ఇబ్బంది కలిగినా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం తక్కువ సమయంలో ముఖ్యమంత్రి ఆలోచన మేరకు చేసిన పుష్కరాలు దిగ్విజయం అయ్యాయని తెలిపారు. వర్షం వల్ల అంతరాయం ఏర్పడినా భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. గోదావరి, ప్రాణహిత, అంతరవాహిని సరస్వతి సంగమంలో మొట్ట మొదటిసారిగా పుష్కరాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సరస్వతి మాతా 17 అడుగులు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. దాదాపు 30 లక్షల మంది భక్తులు పుణ్య స్నానాలు చేశారని, ఈ ప్రాంతానికి అన్ని లక్షల మంది ఎన్నడూ రాలేదని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు భక్తులకు మంచినీరు, అన్నదానం చేసారని అభినందించారు. రాబోవు గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా జరుపుతామని అన్నారు. తెలంగాణ లో ఎపుడు ఇలాంటి కార్యక్రమాలు జరగలేదని తెలిపారు. కాశీ పండితులు. ప్రతి రోజు సరస్వతి నవరత్న మాలా కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. మీడియా ద్వారా లక్షలాది. మంది భక్తులు వచ్చేలా ప్రచారం చేశారని, టివి ఛానళ్ల ద్వారా వీక్షి ంచే అవకాశం కల్పించారని అభినందించారు. శాఖల సమన్వయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బ్రహ్మణోత్తములు ప్రతి రోజు వేద మంత్రాలు వల్లించారని అభినందించారు. పుణ్య స్నానాలు సంవత్సరం పాటు చేసేందుకు అవకాశం ఉందని, రాలేని భక్తులు సంవత్సర కాలంలో ఎపుడైనా పుష్కర స్నానాలు చేయొచ్చని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ శ సరస్వతి పుష్కరాల నిర్వహణ కోసం అహర్నిశలు కృషిచేసిన అధికారులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చాలా తక్కువ సమయంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ప్రత్యేక చొరవతో ముందస్తు ప్రణాళికల ద్వారా అధికారులకు సూచనలు జారీ చేస్తూ సలహాలు తీసుకుంటూ అందుకు అనుగుణంగా సరస్వతి పుష్కరాలు విజయవంతానికి కృషి చేశారని అభినందించారు. రానున్న గోదావరి పుష్కరాలకు శాశ్వత సదుపాయాలు కల్పిస్తామని, పుష్కరాల ముగింపు సందర్భంగా చిరుజల్లులు కురవడంతో ఆ దేవతల అనుగ్రహం అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం చిన్న గ్రామం అని ఈ గ్రామంలో ఇంత గొప్ప మహా సరస్వతీ పుష్కరాలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. 5 నెలల ముందు నుండి ప్రణాళికలు సిద్ధం చేశామని అందుకు అనుగుణంగా ప్రభుత్వం 40 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని, వాటి ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పన చేశామని అన్నారు. పుష్కరాల నిర్వహణకు సహకరించిన స్థానిక ప్రజలకు, అధికారులకు క్షేత్రస్థాయిలో పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సరస్వతి పుష్కరాలు మొదటి 12 రోజులు ఆది ఆరంభమని, సంవత్సర కాలం పొడవున ఈ సరస్వతీ పుష్కరాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ నాగఫణి శర్మ, ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మదన్ మోహన్, మక్కన్ సింగ్, ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు, ఎస్పీ కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు. అనంతరం సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం వీక్షి ంచారు.



## ప్రజావాణి ధరఖాస్తులను పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజావాణిలో వచ్చే ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజలను నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ ధరఖాస్తుదారులకు దిశానిర్ధేశం చేసి పరిష్కరించాలని అన్నారు. మొత్తం 122 ధరఖాస్తులు రాగా పరిష్కార నిమిత్తం ఆయాశాఖల అధికారులకు అందజేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు రవాణా తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువవికాసం పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ ప్రజావాణిలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, డిఏఓ విజయనిర్మల, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్‌కుమార్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, మత్స్యశాఖ అధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్, జిల్లా అధికారులు, ఆయా మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.



## శాంతియుతంగా జరిగిన వేలం

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాపోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని ఆర్.ఐ స్టోర్స్, ఎం.టి సెక్షన్ వద్ద పనికిరాని వాహన భాగాలు, ఫర్నిచర్, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు తదితర వస్తువుల బహిరంగ వేలం శాంతియుతంగా జరిగిందని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. ఎం.టి సెక్షన్ నుండి పనికిరాని వాహన భాగాల ద్వారా రూ.46,200/-, ఆర్.ఐ స్టోర్స్‌లోని ఇతర వస్తువుల ద్వారా మొత్తం రూ.1,25,900/- ఆదాయం లభించినట్లు తెలిపారు. వేలం ద్వారా వచ్చిన సొమ్మును జిల్లా ట్రెజరిలో డిడి ద్వారా జమచేయడం జరిగిందన్నారు. ఈ వేలంలో ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాస్, ఐటి సెల్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, డిసిఆర్‌బి సిఐ సత్యనారాయణ, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, ఏవో సూపరింటెండెంట్, ఆర్.ఐ సోమ్లునాయక్, ఆర్.ఐ భాస్కర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణికి 40 ఫిర్యాదులు

**ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు, మే 26, ప్రభాతవార్త :

కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 40 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 13, గృహ నిర్మాణ శాఖకు 15, పెన్షన్ 02, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 09 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

